17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
23 మంగళవారం, జులై 2024 పేజీలు: 08

# సబ్ కలెక్టరేట్‌లో ఫైళ్ల దగ్ధంలో కుట్ర కోణం..

యాక్సిడెంటల్ గా జరగలేదు ఇన్సిడెంట్ అని నిర్ధారణకొచ్చాం..
ఆయా శాఖల అధికారులను అన్ని కోణాల్లో విచారించాం
10 బృందాలతో దర్యాప్తు వేగవంతం చేస్తున్నాం
ఎవరెవరు వచ్చారు.. ఆదివారం రోజు ఇక్కడ ఎందుకు పని చేశారన్నదానిపైన ఆరాతీస్తున్నాం
కొత్త బిల్డింగులో వైరింగ్ నాణ్యత బాగుంది,
అంత ప్రమాదం జరిగినా నాణ్యత ప్రమాణాలతో కూడిన రాగి వైరు కాలలేదు
మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని భూములు, పాస్ బుక్కులు వివరాలు
తాసిల్దార్ కార్యాలయంలో మరో ఫైలు ఉంటుంది.
ఇక్కడ ఫైళ్లు కాలిపోయిన తాసిల్దార్ కార్యాలయంలో మరో ఫైలు సేకరించి రికార్డులు పదిలం చేస్తాం
గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులపై అనుమానం ఉంది
మీడియాకు తెలిపిన డిసిపి ద్వారక తిరుమలరావు, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ...



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో ఫైళ్ల దగ్ధం వెనుక కుట్ర కోణం దాగి వుంది. ఇన్సిడెంట్ వల్ల జరిగిందే కానీ యాక్సిడెంట్ జరిగి కీలక ఫైళ్లు దగ్ధం అయ్యాయని నిర్ధారణకు వచ్చినట్లు సోమవారం సాయంత్రం రాష్ట్ర డీసీపీ ద్వారక తిరుమల రావు అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మీడియాఎదుట మదనపల్లె సబ్ కలెక్టరేట్లో జరిగిన ఫైళ్లదగ్ధం వివరాలను వెల్లడించారు. ఘటన వెనక కుట్ర కోణం దాగి ఉందండంతో ఆయా శాఖల అధికారులతో అన్ని కోణాల్లో విచారించామన్నారు. కీలక ఫైళు ళ్ళ దగ్ధం పక్క ఇన్సిడెంట్ గా నమ్ముతున్నామని తెలిపారు. ఎవరెవరు వచ్చారు ఎందుకు ఇక్కడ ఆదివారం రోజు ఇక్కడ పని చేశారని దానిపైన ఆరా తీస్తున్నామని తెలిపారు. కొత్త బిల్డింగులో వైరింగ్ నాణ్యత బాగుంది, నాణ్యత ప్రమాణాలతో కూడిన రాగి వైరు కాలకుండా ఉందన్నారు. మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలోని భూములు, పాస్ బుక్కులు వివరాలు తాసిల్దార్ కార్యాలయంలో మరో ఫైలు ఉంటుందని, ఇక్కడ ఫైళ్లు కాలిపోయిన తాసిల్దార్ కార్యాలయంలో మరో ఫైలు సేకరించి డాక్యుమెంట్లను సిద్ధం చేస్తాంమని కలెక్టర్ పేర్కొన్నారు. అయితే గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులపై అనుమానం ఉందని తెలిపారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారన్నారు. వారి ఆదేశంతో సిఐడి చీఫ్, అన్నమయ్య జిల్లా కలెక్టర్, ఉద్దేశ్య పూర్వకంగా భూములకు సంబంధించి కీలక ఫైల్స్ దగ్ధంపై వెంటనే విచారణ చేపట్టి అగ్నిప్రమాద ఘటనపై ప్రభుత్వం అత్యవసర విచారణ చేపట్టిందని తెలిపారు. కీలక ఫైల్స్ అగ్ని ప్రమాదంలో దగ్గం అయ్యాయని సమాచారం. నూతన సబ్ కలెకర్ట్ బాధ్యతలు చేపట్టడానికి గంటల ముందే ఈ ఘటన ఘటనను అంత్యంత సీరియస్ గా తీసుకున్న ప్రభుత్వం.. అగ్నిప్రమాదమా, కుట్ర పూరితమా అనే అంశంలో విచారణ చేయాలని అధికారులను ఆదేశించింది. ఉద్దేశ్య పూర్వకంగా భూములకు సంబంధించి కీలక ఫైల్స్ దగ్ధం చేశారనే ఆరోపణలపై తీవ్రంగా స్పందించిన సీఎం చంద్రబాబు. వెంటనే ఘటనా స్థలానికి హెలికాప్టర్‌లో వెళ్లాలని డీజీపీకి ఆదేశాలు జారీ చేయడంతో డీసీపీ, సిఐడీ చీఫ్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మదనపల్లికి చేరుకొని ప్రతి బృందాలతో ప్రత్యేక దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఘటనపై వేలముద్ర డిపుణులు, జాగిలాలతో ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు. సీసీ కెమెరాలు, సెలవు దినమైన ఆదివారం ఇక్కడికి ఎవరెవరు వచ్చారు. అన్న కోణంలో లోతుగా దర్యాప్తు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఫైళ్ల దగ్ధం వెనుక మదనపల్లి సభ్యుల పరిధిలో డికెటి, చుక్కల భూములు కోట్ల రూపాయలవి అన్యాక్రాంతం అయ్యాయని వాటిపై దృష్టి సారించడం జరిగిందన్నారు. వాస్తవాలు ఏమిటది త్వరలోనే నీకు తెలుస్తామని నిందితులు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమన్నారు.

# అగ్ని ప్రమాద బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటి, మేజర్ న్యూస్: మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంపై రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లు దగ్ధం కావడానికి గల కారణాలు తెలుసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం సత్వర విచారణ జరిపి రెవెన్యూ రికార్డుల దగ్ధం వెనుక ఎవరి హస్తం ఉందో గుర్తించాలన్నారు. ఈ ఘటనలో వైకాపా నేతల హస్తం ఉన్నట్లు పలు అనుమానాలు ఉన్నాయన్నారు. మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో పెద్దిరెడ్డి కుటుంబం భూ దందాలకు పాల్పడిన విషయం తెలిసిందే వారి అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చే సమయంలో రికార్డులు దగ్ధం చేయడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయానికి ఐఏఎస్ అధికారిని సబ్ కలెక్టర్ గా నియమించడంతోనే దుండగులు ఈ దురాగతానికీ పాల్పడ్డారన్నారు. రికార్డులు దగ్ధం కావడానికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. వైకాపా నేతల భూ అక్రమాలను వెలికి తీసి గత ప్రభుత్వ పాలకులు చేసిన అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో ముఖ్యంగా కీలకమైన తపాలా విభాగం, 22(ఏ) విభాగం లో రికార్డులు కాలి బూడిద అయ్యాయన్నారు. 22(ఏ) విభాగంలో గౌతమ్ తేజ్ అనే అధికారి ఆదివారం రాత్రి 11 గంటల వరకు కార్యాలయంలోనే ఉన్నట్లు తెలిసిందన్నారు. ఆ తర్వాత ఘోర అగ్నిప్రమాదం జరగడం ఆశ్చర్యంగా ఉందన్నారు. 4లో

# క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన సమాచారాన్ని అందచేయాలి

## ఎస్పీ హర్షవర్ధన్ రాజు



కడప క్రైమ్ మేజర్ న్యూస్: రికార్డులను ఎప్పటికపుడు అప్ డేట్ చేయాలని అదే విదంగా ఖచ్చితమైన సమాచారాన్ని అందజేయాలని ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన సమాచారం వచ్చేలా సమాచార వ్యవస్థ ను పటిష్టం చేసుకోవాలని సూచించారు. స్పెషల్ బ్రాంచ్ పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్.పి గారు పలు సూచనలు చేశారు. సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్.సుధాకర్, ఇన్స్పెక్టర్ యు.వెంకట కుమార్,జిల్లాలోని ఎస్.బి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలి

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి



కడప కలెక్టరేట్, మేజర్‌న్యూస్: జిల్లా నలుమూలల నుండి వ్యయ ప్రయాసలు ఓర్చి జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారుల సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి. విచారించి పరిష్కార మార్గాలను చుపాలని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని గ్రీవిన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి తో పాటు డిఆర్వో గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్,..లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలక్టర్ శివశంకర్ లోతేటి మాట్లా డుతూ ఫిర్యాదు దారుల 6లో

# ముగ్గురు రెవెన్యూ అధికారులు సస్పెండ్

## రెవెన్యూ కార్యాలయాల వద్ద నైట్ వాచ్ మెన్ తప్పనిసరి నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి

కడప, మేజర్‌న్యూస్: చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి సస్పెండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బద్వేల్ డివిజన్ బి.కోడూరు మండలం మున్నెల్లి రెవెన్యూ గ్రామం సర్వే నెంబర్‌లో 4.27 ఎకరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు (1985) చెందిన స్థలాన్ని.. జి.విద్యాసాగర్ , డిప్యూటీ తహశీల్దార్ (ఎఫ్ఏసి) (28.10.2023), గ్రామ సర్వేయర్ ఏ.ప్రవీణ్ కుమార్, వీఆర్వో జే. గురవయ్య.ఈ ముగ్గురు కలసి రికార్డులను వెరిఫై చేయకుండా, ప్రాథమిక విచారణ చేయకుండా దురుద్దేశ్యంతో, నిబంధనలకు వ్యతిరేకంగా కొండా వెంకటసుబ్బమ్మకు మ్యుటేషన్ చేశారు. దీంతో కొండా వెంకటసుబ్బమ్మ 14.2.2024 లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (ప్యాక్స్) లో మార్టిగేజ్ చేసి రూ.8 లక్షల రుణం (లోన్) కూడా తీసుకుంది. ఈ మొత్తం వ్యవహారంపై బద్వేల్ ఇన్‌చార్జి ఆర్డీవో చంద్రమోహన్ ను విచారణ అధికారిగా నియమించి నివేదికను తెప్పించుకున్న జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పై ముగ్గురు రెవెన్యూ అధికారులను తక్షణమే సస్పెండ్ చేశారు. అంతే కాక వీరిపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా చార్జెస్ ను కూడా ఫ్రేమ్ చేశారు. ఇక మీదట ఏ అధికారి అయినా చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్బడిన, నిబంధనలకు వ్యతిరేకంగా 4లో

## రాయచోటి, రాజంపేట రికార్డులు జాగ్రత్త



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులను కాల్చివేయడం తప్పుడు పనులు లెక్కలేకుండా చేశా రనడానికి నిదర్శనమని అన్నమయ్య జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు యనమల భగవాన్ సహాయరెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో భూమి విలువ కోట్లల్లో ఉన్న ప్రాంతాలైన రాయచోటి, రాజంపేట, సుండుపల్లిలో కూడా వైఎస్సార్సీపీ నాయకులు అధికారులను లోబర్చుకుని విపరీతమైన భూక బ్జాలు, రికార్డుల టాంపరింగ్, దొంగ రిజిస్ట్రే షన్లకు పాల్పడ్డారన్నారు. వాటిని కప్పి పుచ్చుకోవడానికి ఎంతటి ఘాతు కానికైనా దిగజారుతారని ఆరోపించారు. అందువల్ల అక్కడ కూడా మదనపల్లె లాంటి ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం లేకపోలేదన్నారు. అందువల్ల ఉన్నతాధికారులు అప్రమత్తమై అలాంటి ఘటనలకు చోటివ్వకుండా పటిష్ట మైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ అలాంటి ఘటనలు పునరావృతమైతే మాత్రం ప్రస్తు తమున్న అధికారులే వాటికి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## పాఠశాలలలో ఘనంగా శిక్ష సప్తాహ్

### హాజరైన మండల విద్యాశాఖ అధికారులు



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : స్థానిక బాలాజీ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి లక్ష్యంగా జాతీయ విద్యావిధానం ప్రవేశపెట్టింది. ఈ నూతన విద్యా విధానాన్ని ప్రవేశ పెట్టి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శిక్ష సప్తాహ్ (విద్యా వారం) పేరుతో సోమవారం నుండి 29వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు విద్యాశాఖ కార్యాచరణ రూపొందించింది. అందులో భాగంగా నేడు బాలాజీ నగర్ పాఠశాలలో విద్యార్థుల చేత ఉపాధ్యాయులు బట్టలు వ్యర్థపదార్థాలతో తోలుబొమ్మలతో కూడిన జంతువులు పక్షుల ముసుగులను తయారు చేయించారు. వాటిచేత నాటిక ప్రదర్శించారు. పజిల్ ఛాలెంజ్ కార్డులను, లూడో కార్డులను, స్టోరీ కార్డులను, చార్ట్ మేకింగ్‌తో కూడిన ఆహారం కూరగాయలు స్థానిక మార్కెట్, నా కుటుంబం మొదలైన థీమ్‌లతో విద్యార్థులలోని సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ పాఠశాలలోని విద్యార్థుల చేత మంచి టీఎల్ఎంను తయారు చేయించి ప్రదర్శించడమైంది. ఈ ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారులు విద్యార్థుల ప్రతిభను, ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, ఉపాధ్యాయులు ఈశ్వర్‌నాయక్, ఆనంద్, విశ్రాంత ఉపాధ్యాయులు విశ్వప్రసాద్, సరోజ, ఆనంద నాయుడు పాల్గొన్నారు.

## చిలమకూరుంధార్ నమోదు కేంద్రం

యర్రగుంట్ల మేజర్ న్యూస్ ఆధార్ నమోదు చేసుకున్నప్పటి నుండి చిన్న పిల్లలకైతే 9 సంవత్సరాలు వరకు ముఖ, వేళ్ళ గీతలు మార్పులు చేర్పుల ద్వారా ఆధార్ నమోదు కేంద్రంలో చేయడం చూస్తుంటాం. అలానే మండలంలోని చిలమకూరు గ్రామంలోని సచివాలయం1లో మంగళవారం నుండి నాలుగు రోజులపాటు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జ్ పంచాయితీ కార్యదర్శి కృష్ణ విలేకరులకు తెలియజేశారు. ఈ ఆధార్ క్యాంప్‌లో కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్డేట్, ఆధార్‌కి మొబైల్ నంబర్ లింక్ సహా ఆధార్‌కి సంబంధించిన అన్ని రకాల సేవలు చేయడం జరుగుతుంది. ఈ సదవకాశాన్ని చిలమకూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## 23వ తేదీ పొలం పిలుస్తోంది

బద్వేల్ మేజర్ న్యూస్ : జూలై నెల 23 తేదీ నుండి ఖరీఫ్ సీజన్ మొత్తం అనగా సెప్టెంబర్ నెలాఖరు వరకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించనున్నట్లు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. నాగరాజు తెలిపారు. క్షేత్రస్థాయిలో పంట పొలాల పరిశీలన, తదుపరి రైతులతో ముఖాముఖి ఉంటుంది. క్షేత్ర స్థాయిలో సమస్యలు గుర్తించి పరిష్కారానికి కృషి చేసి రైతులకు సాంకేతిక సలహాలు ఇవ్వడం ఈ కార్యక్రమ ఉద్దేశ్యం. వారంలో ప్రతి మంగళ, బుధ వారాల్లో ఈ విస్తరణ కార్యక్రమం ఉంటుంది. ఇందులో రైతు సేవా కేంద్ర సహాయకులు మండల వ్యవసాయాధికారి పాల్గొంటారన్నారు. జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ ఉంటుంది. తక్కువ పెట్టుబడితో అధిక నికరాదాయం పొందేలా రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ఇప్పటికే రూపొందించడం జరిగింది. ప్రజాప్రతినిధులు కూడా పాల్గొంటార

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యాసామగ్రి పంపిణీ



రాజంపేట,మేజర్ న్యూస్ రాజంపేట మండలం శంకరాపురం ప్రాథమిక పాఠశాల నందు లయన్స్ క్లబ్ ఆఫ్ రాజంపేట వారిచే క్లబ్ అధ్యక్షులు నర సింహ రాజు సహకారంతో విద్యా సామగ్రిని పంపిణీ చేయడం జరి గింది ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు మాట్లా డుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ ఎంత అవసరమని చిన్న వయసు లోనూ మంచి క్రమశిక్షణ గల విద్యార్థులు కలవర్చుకుంటే భవిష్యత్తు లో ఉన్నత స్థితికి వెళ్లడానికి అవకాశం ఉంటుందని శీలంలేని జ్ఞానం వ్యర్థమని వార న్నారు కావున క్యారెక్టర్స్ మోర్ ఇంపార్టెంట్ క్యారెక్టర్ విల్లాస్ ఎవరీ థింగ్ విల్లాస్ కావున ప్రతి ఒక్కరు కూడా శీలంతో కూడిన జ్ఞానాన్ని పెంపొందించు కోవాలని వారన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు నరసింహరాజు కార్య దర్శి పిడికిటి సంతోష్ లయన్స్ క్లబ్ నాయకులు షేక్ అబ్దుల్లా పెనిగల పాటి చంద్ర నాయుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి ఉపాధ్యాయులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్మిత సబర్వాల్‌పై యుపిపిఎస్‌సి చర్యలు తీసుకోవాలి

### రాజంపేట విభిన్న ప్రతిభావంతుల సేవా సంఘం



రాజంపేట, మేజర్ న్యూస్ ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ దివ్యాంగులపై బాధ్యత రహితమైన రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి అవ మానకరంగా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని, పరిపాలన చేయడానికి కావాల్సింది అందం శరీరాకృతి కాదని, తెలివితేటలు పరిపాలన విజ్ఞత కావా లని, దివ్యాంగులకు అది పరిపుష్టిగా ఉందని, ఇప్పుడే దివ్యాంగులకు సరైన అవకాశాలు రాకపోవడం వలన నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని, యూపీ ఎస్ఎస్సిలో ఏపీ ఎస్ఎస్సిలో దివ్యాంగులకు నకిలీ సర్టిఫికెట్ను వాడుకుని ఉద్యోగాలు పొందుతున్నారని, అయినా కూడా వాటిపైన చర్యలు కూడా తీసు కోకుండా ఉన్నారనీ, దీంతోపాటు స్మిత సబర్వాల్ రిజర్వేషన్ దివ్యాంగులకు అవసరం లేదు అనడం ఆమె బాధ్యత రహితమైన మాటలు దివ్యాంగుల లోకానికి బాధను కలిగిస్తున్నాయన్నారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం వికలాంగులను కించపరిస్తే సెక్షన్ 92 ప్రకారం నాన్ బెయిల్ వారెంట్ను జారీ చేయాలి లేకుంటే అగర్వాల్ దివ్యాంగుల లోకానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని రాజంపేట విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షుడు అబ్దుల్‌ఖాదర్ రాజంపేటలోని మన్నూరు తన కార్యాలయంలో స్పందించారు. కార్యక్రమంలో పుల్లంపేట అధ్యక్షుడు సుబ్బ నరసారెడ్డి,ఉపాధ్యక్షులు ఖాదర్ బాషా,కోశాధికారి నరసింహులు,సభ్యులు ప్రసాద్,ఓబయ్య పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి టైక్వాండ పోటీలలో సెయింట్ ఆంటోనీస్ పథకాల పంట



కలసపాడు మేజర్ న్యూస్ : కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి టైక్వాం డ పోటీలలో పాల్గొని తమదైన శైలిలో విజయాన్ని సాధించి ఆరు పథకాలను మూడు రజితం మూడు కాంస్యపథకాలను కైవసం చేసుకున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్రా, ప్రభావతి పాఠశాల కరస్పాండెంట్ చిత్రా, రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లా డు తూ, నేటి సమాజంలో విద్యార్థులు ఒక చదువులోనే కాకుండా అన్ని రంగాల లోనూ ముందుకు రావాలని, అనుకున్నది సాధించాలంటే ఏకాగ్రత, క్రమ శిక్షణ, పట్టుదల కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అనంతరం పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టైక్వాం డో మాస్టర్, దిలీప్ పాల్గొన్నారు.

## హక్కుల కోసం పోరాడితే ఆరోపణలా?



రాజంపేట మేజర్ న్యూస్.రాజంపేట పట్టణంలో శనివారం నాడు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు కలిసి రాజంపేట టిడిపి ఇంచార్జ్ సుగవాసి బాల సుబ్రమణ్యం గారికి వినతి పత్రం ఇవ్వడాన్ని వామపక్ష విద్యార్థి సంఘాలాగా స్వాగతిస్తున్నాం. అందులో విద్యార్థి సంఘ నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నా రని వేధిస్తున్నారని ఇలాంటి పదాలు ఉపయోగించి ఆరోపణలు చేయడం వామపక్ష విద్యార్థి సంఘాలుగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని సోమవారం నాడు ఆర్ అండ్ బి బంగ్లా ఆవరణంలో ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు, ఏఐఎస్ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థలు యాజమాన్యాలపై ఏ విద్యార్థి సంఘాలు దౌర్జన్యాలు వేధింపులు చేస్తున్నారో వాటినీ బహిర్గతం చేయాలని అలా ప్రవర్తించిన విద్యార్థి సంఘం నాయకులపై వామపక్ష సంఘాలుగా తీవ్రంగా ఖండిస్తున్నాం. ఫీజు పట్టికు లర్స్ నోటీస్ బోర్డ్‌లో పెట్టాలని బిఈడి ఉపాధ్యాయులు ఉండాలని, ప్రతి పాఠశాలకు గ్రౌండ్ ఫెసిలిటీస్ ఉండాలని, ప్రభుత్వం నిబంధనలు ఒకపక్క చెబుతున్న వాటిని పాటించే ప్రైవేటు విద్యాసంస్థలు లేవని తెలిపారు. ఇప్పటికైనా ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థుల పక్షాన అసలైన పోరాటాలు నిర్వహిస్తున్న వామపక్ష విద్యార్థి సంఘాలను కూడా ఏ పోరాటాలు చేయని విద్యార్థి సంఘాలతో పోల్చడం దురదృష్టకరమని కాబట్టి ఇప్పటికైనా అలాంటి పోరాటాలు విద్యార్థి సంఘాలను బహిర్గతం చేసి వారిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర, ఏఐ ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బాల సుబ్రహ్మణ్యం, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ఐఎఫ్ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి శెట్టిపల్లి సాయికుమార్, కన్న, చంగయ్య, మధు, ప్రసాద్, సాయి, రాజా, సుబ్ర మణ్యం, రామచంద్ర, తదితర విద్యార్థి సంఘ నాయకులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం అగ్నిప్రమాదం వెనుక వైకాపా హస్తం

### రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్




మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో రికార్డులను దగ్ధం చేయడాన్ని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిది ఆర్.జె.వెంకటేష్ తీవ్రంగా ఖండించారు.సోమవారం స్థానిక మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యాలయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో మాజీ మంత్రి హస్తం ఉందని ఆరోపించారు. గతంలోను పుంగనూరు ఎంపీడీవో కార్యాలయంలోను రికార్డులు దగ్ధం చేయడం ఇందుకు అనుమానం కలిగిస్తోందని పేర్కొన్నారు. తంబళ్లపల్లి, మదనపల్లి, పుంగనూరు, రాయచోటి నియోజకవర్గాల్లో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల్లో వున్న రెవెన్యూ రికార్డులకు మరింత గట్టి భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ ప్రాంతాల్లో ఎక్కువగా భూ ఆక్రమణలు జరగడం,22ఏ సెక్షన్ క్రింద భూములు చేర్చి,రైతులు వద్ద లాక్కోవడం వంటి కార్యక్రమాలు ఊతమిస్తున్నాయన్నారు. పుంగనూరు నియోజకవర్గంలో రాగాని పల్లె వద్ద మాజీ మంత్రి చేసిన భూ బాగోతంపైన రికార్డులు కంప్యూటర్ గదిలో భద్రపర్చడం జరిగిందని గుర్తు చేశారు.ఆయా రికార్డులు మాయం చేయడానికే అగ్ని ప్రమాదంలో కాలిపోయాయిని చెప్పే దుస్సాహసానికి పాల్ప డ్డారని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో రెవెన్యూ కార్యాలయాల్లో రికార్డులను భద్రపరచాలని లేనిపక్షంలో అక్కడ కూడ అగ్ని ప్రమదాలు జరిగే అవకాశం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులను బదిలీ చేయడంతోపాటు వారిపై నిఘా పెట్టాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవడంతోపాటు ఇందులో బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రాటకొండ మధుబాబు, టి.ఆనంద్, ప్రభాకర్, గణేష్, పిల్లరవి పాల్గొన్నారు.

## అనాథ మృతదేహానికి అంత్యక్రియలు



కాశినాయన మేజర్ న్యూస్ : మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో సగిలేరు నది ఒడ్డున ఉన్న వివేకానంద సేవా శ్రమంలో సేద తీరుతున్న అనాథ అయిన అవ్వకు సోమ వారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ప్రతి నిధులు అంత్యక్రియలు నిర్వహిం చారు. వివేకానంద సేవాశ్రమం వ్యవస్థాప కులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం జ్యోతి క్షేత్రంలో కన్న కొడుకే వదిలేసి వెళ్లిపోయాడు. ఆ అవ్వ దీనస్థితిని గమ నించిన రామకృష్ణారెడ్డి అక్కున చేర్చుకుని సేవాశ్రమంలో చేర్చుకున్నారు. మల మూత్రాలు సైతం మంచం మీదనే విస్జరిస్తున్న ఆ అవ్వకు ఆశ్రమం నిర్వాహకులే సపర్యలు చేసి తమ సేవాభావాన్ని చాటుకునేవారు. సోమవారం ఆ అవ్వ అనారోగ్యంతో మృతి చెందటంతో సంప్రదాయబద్ధంగా అంత్యక్రి యలు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయితీ వెల్ఫేర్‌మనోజ్, సంస్థ ప్రతి నిధులు సుంకెవెంకటేశ్వర్లు, చిన్ని సునీల్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యం ఎంచుకోవాలి

### ఇంఛార్జి ప్రిన్సిపాల్ చెరుకూరి శ్రీనివాసులు



వేంపల్లె మేజర్ న్యూస్: విద్యా ర్థులు విధ్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటి ని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని స్థానిక జడ్పీ బాలికల ప్లస్ 2 ఇంఛార్జి ప్రిన్సిపాల్ చెరు కూరి శ్రీనివాసులు అన్నారు. సోమ వారం ప్లస్ 2 ప్రాంగణంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ విద్యార్థినిలు, జూనియర్ ఇంటర్ విద్యార్థినిలకు స్వాగత కార్య క్రమం ఏర్పాటు చేయడం ఆన వాయితీ అని వెల్లడించారు. దీంతో విద్యార్థినిలు పరస్పర సహకారం, సఖ్యతతో ముందుకెళ్లెందుకు అవకాశం ఉంటుందన్నారు. విధ్యార్థినిలు తమకు అర్థం కాని విషయాలను అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని, తమ సబ్జెక్టుల్లో ఎదురయ్యే సందేహాలు నివృత్తి చేసుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పోటి ప్రపంచంలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణిం చినప్పుడే చదివిన చదువుకు సార్థకత లభిస్తుందన్నారు. కార్య క్రమం లో పిజీటీ అధ్యాపకులు గురునాథ్ రెడ్డి, రమేష్, వెంకట్, సురేష్, కృష్ణవేణి, రాధ, రెడ్డిసాయి, పద్మావతి పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంపిడిఓ



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ రానున్న వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచు కొని సర్పంచులు అప్రమత్తంగా వ్యాధులు ప్రబలకొండ జాగ్రత్తపడాలని రైల్వే కూడా ఎంపీడీవో కె.వి సుబ్ర హ్మణ్యం అన్నారు. సోమవారం రైల్వే కోడూరులోని 21 పంచాయతీల సర్పంచులతో సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామా లలో అప్రశుభ్రంగా లేకుండా పరిశుభ్రంగా ఉంచుకొని తగు జాగ్రత్తలు పాటిస్తే జబ్బులు ప్రభులవని అవసరమైన చోట్ల బ్లీచింగ్ పౌడర్ చల్లి మురుగు కాలవలు ఉన్న నీటిని తొలగించాలని వారు సూచించారు. రానున్నది వర్షాకాల పరిస్థితుల్ని జాగ్రత్తలు తీసుకొని చిన్నపాటి విష జ్వరాలు రాకుండా గ్రామాలలో పూర్తిస్థాయిలో పరిశుభ్రతను పాటించి గ్రామాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని ఎండిఓ పేర్కొన్నారు. అనంతరం రాబోవు వినాయక చవితికి మట్టి విగ్రహాలు వాడాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరిని గ్రామా లలో అవగాహన కల్పించే విధంగా సర్పంచులు కృషి చేయాలని మట్టి విగ్రహాలతోనే వినాయక చవితి జరుపు కోవాలని వారు అన్నారు. కార్య క్రమంలో ఈఓపిఆర్డి నాగార్జున, సర్పంచులు శివయ్య, దొమ్మరాజు సుబ్ర హ్మణ్యం రాజు, దార్ల చంద్రశేఖర్, హరికృష్ణ రెడ్డి, సంయుక్త పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### దోమల నియంత్రణకు చర్యలు




వేంపల్లె మేజర్ న్యూస్: దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధులైన మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధుల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య సూచించారు. డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా సోమ వారం స్థానిక ఇమామ్ నగర్ ప్రాంతాల్లో ఇంటింటా ఫీవర్, లార్వా సర్వేలు చేపట్టారు. దోమల నివారణకు సైఫోనోథ్రిన్ పిచికారి చేశారు. సిద్దయ్య మాట్లా డుతూ ప్రస్తుతం వర్షాలు కురవడంతో విషజ్వరాలు ప్రభలకుండా ఉండేందుకు చర్య లు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా జ్వరాల బారిన పడకుండా జాగ్రత్త లు తీసుకోవాలని కోరారు. పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, వ్యక్తిగత శుభ్రత తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి శుక్రవారం ఖచ్చితంగా డ్రైడే తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపి హెచ్ఇఓ బాబా ఫకృద్దీన్, సిహెచ్ఓ రుక్మిణి, ఆరోగ్యకార్యకర్తలు సౌభాగ్య, స్వప్న పాల్గొన్నారు.

## అన్నిదానాల్లోకి విద్యాదానం గొప్పది




మదనపల్లె,మేజర్ న్యూస్ : సొంత లాభం కొంత మానుకుని తోటి వారికి తోడ్పడవోయ్ అనే సూక్తిని అక్షరాల పాటిస్తూ సమాజ సేవ కోసం తనవంతు కృషి చేస్తు న్నారు స్థానిక బాలాజీ నగర్‌కు చెందిన మెకానిక్ రమేష్. సోమ వారం చైతన్య అనాధాశ్రమంలోని ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులకు రూ.3400 విలువ చేసే నాలుగు జతల యూనిఫాం అందజేశారు.ఈ సంద ర్భంగా సంస్థ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు జనరల్ సెక్రెటరీ కవితా రాణిలు మాట్లాడుతూ మెకానిక్ రమేష్ కుటుంబంలో ఎటువంటి శుభకార్యం జరిగిన చైతన్య సంస్థలోని పిల్లలతో కలిసి జరుపుకోవడం ఆన వాయితీ అన్నారు. సంస్థకు తనవంతు సహాయ, సహకారాలు అందిస్తున్న రమేష్ వారి కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదు



రామాపురం మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ శ్రీనివాసులు అన్నారు. సోమ వారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి పలు సమస్యలపై వినతులను స్వీకరిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చేటువంటి ఫిర్యాదుల పైన అధికారులు దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం కానీ వాటిపై అర్జీదారు నికి అర్థమయ్యేటట్లు వివరించి ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ఎక్కువగా భూమి సమస్యలపైనే ఫిర్యాదులు వస్తున్నాయని వీటిపై తగు అధికారులు దృష్టి సారిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు విద్యుత్ శాఖ వరప్రసాద్ రెడ్డి ఎంఈఓ రామకృష్ణుడు ఆర్ ఐ రవి కుమార్ అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ తదితర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## చర్మంపై స్పర్శలేని మచ్చలు కుష్టు కావచ్చు



రామాపురం మేజర్ న్యూస్: చర్మంపై స్పర్శ లేని మచ్చలు కుష్టు వ్యాధి లక్షణాలు కావచ్చు అని వెం టనే గ్రామాల్లోకి వస్తున్న ఆరోగ్య కార్యకర్తకు చూపించాలని ఎం.ఎల్ హెచ్.పి తులసమ్మ అన్నారు మండలంలోని సరస్వతిపల్లె పంచా యతీ దళితవాడలో సోమవారం జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కుష్టు వ్యాధి లక్షణా లపై సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె పలువురిని పరీక్షిం చారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ఈ నెల 18 తేదీ నుండి ఆగస్టు రెండు వరకు కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించే కార్యక్ర మం నిర్వహిస్తున్నారని చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం బత్తాయి తొక్కలాగా ఉండడం చెవులపై వీపుపై ఎదపై నొప్పిలేని బుడిపెలు కనుబొమ్మలు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం ముక్కుదిబ్బడ ముక్కులో రక్తం కారడం కాళ్లు చేతులు తిమ్మిర్లు అరచేతుల్లో అరికాళ్ళలో స్పర్శ కోల్పోవడం చల్లని వస్తువులు వేడి వస్తువులు గుర్తించలేక పోవడం చేతుల నుండి వస్తువులు జారిపోవడం చేతి వేళ్ళు వంకర్లు తిరగడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే ఆరోగ్య కార్యకర్తను సంప్రదించి లక్షణాలు తెలియ జేయాలన్నారు కుష్టి వ్యాధికి సంబంధించిన మందులు ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య కార్యకర్త వద్ద ఎండి టీ మందులు ఉచితంగా లభిస్తాయని తెలిపారు ప్రాథమిక దశలో మందులు వాడడం వల్ల అంగవైకల్యం నిర్మూలనకు అవకాశం ఉంటుందని అన్నారు.

## ట్రిపుల్ ఐటీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

వేంపల్లె మేజర్ న్యూస్: 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరేళ్ల సమీకృత సాంకేతిక విద్యను పొందేందుకు ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ల ప్రక్రియను అధికారులు నిర్వహించారు. సోమవారం ఈ ప్రక్రియను డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, అకాడమిక్ డీన్ రత్నకుమారి, పరిపాలనాధికారి రవి కుమార్ లు ప్రారంభించారు. మొట్టమొదటగా శ్రీసత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం, మర్రిమాకులపల్లి గ్రామానికి చెందిన విధ్యార్థి మల్లగుండ్ల మహేష్ బాబుతో అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మొదటగా అడ్మిషన్ కోసం వచ్చిన విధ్యార్థి, విద్యార్థులు ప్రధాన ద్వారం వద్ద టోకెన్ తీసుకుని క్యాంపస్ లో ఉన్న సెంట్రల్ లైబ్రరీ వద్దకు చేరుకున్నారు. అక్కడ గ్రౌండ్ ఫ్లోర్ లో ఫైల్స్ డిస్ట్రిబ్యూషన్ ను ఏర్పాటు చేశారు. అనంతరం ఫస్ట్ ఫ్లోర్ లో క్యాస్ట్ వెరిఫికేషన్ , ఫీజు పేమెంట్, ఐడెంటి కార్డు డిస్ట్రిబ్యూషన్, బయోమెట్రిక్ అటెండెన్స్ తో పాటు చివరగా ఫైల్స్ సబ్మిట్ తో విధ్యార్థి కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేసుకున్నారు. మొదటి రోజున 515 మంది అడ్మిషన్లు ఇవ్వాల్సి ఉండగా, 427 మంది విద్యార్థులు హజరై అడ్మిషన్లు పొందారు. మంగళవారం రోజున మరో 500 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందనున్నారు. అలాగే జులై 24,25 తేదీల్లో ఇడుపులపాయ క్యాంపస్ లోనే ఒంగోలు ట్రిపుల్ ఐటీకి సంబంధించి రెండు రోజుల పాటు కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ట్రిపుల్ ఐటీలను ఏర్పాటు చేసిందని, ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రోజర్ బిన్ని, ఇమ్రాన్ షరీఫ్, అనిల్ కుమార్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కోటేశ్వరి, దీప్తి, చంద్రారెడ్డి, రాఘవరెడ్డి, లింగమూర్తి, జ్ఞాన వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం ఘటన కారకులకు కఠినంగా శిక్షించాలి

### డీజీపీకి చమర్తి జగన్మోహన్ రాజు,శ్రీరామ్ చినబాబు వినతి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాద ఘటనపై విచారణ జరిపి, అందుకు కారకు లైన వారిని కఠినంగా శిక్షించాలని సోమ వారం డీజీపీ ద్వారకా తిరుమలరావుకు తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షు లు చమర్తి జగన్మోహన్ రాజు, తంబళ్లపల్లె ఇంఛార్జ్ జయచంద్రా రెడ్డి,సీడ్ మల్లికార్జున నాయుడు, యశస్వీ రాజ్ టిడిపి నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు, శ్రీరామ్ చినబాబు మాట్లాడుతూ అతి ముఖ్యమైన అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూముల రికార్డులు కలిగిన సెక్షన్ నందు షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం చోటు చేసుకోవడం పలు అనుమానాలకు దారితీస్తోందన్నారు. గతంలో వైసిపి నాయకులు మితి మీరి భూఆక్రమణలకు పాల్పడ్డారని,అవి ఎక్కడ బయటపడతాయోనని ఈ దుశ్చర్యకు పాల్పడి ఉంటారని భావిస్తున్నా మన్నారు.దీనిపై సమగ్ర విచారణ జరిపి కారకులను చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రికార్డుల దగ్ధం వెనుక పెద్దిరెడ్డి హస్తం

### పెద్దిరెడ్డి భు ఆక్రమణలకు పాల్పడ్డారు - దోషులను శిక్షించాలని డిమాండ్

### రికార్డుల దగ్ధం ఘటనపై సీఎం సీరియస్ - అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చెమర్తి జగన్ రాజు



రాయచోటి, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి రికార్డులు దగ్ధం ఘటనపై పెద్ది రెడ్డి హస్తం ఉందని అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు ఆరోపించారు. సోమవారం నాడు రాయచోటిలోని తన కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగనూరు వైసిపి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గత వైసిపి ప్రభుత్వ హయాంలో అనేక భూ ఆక్రమణలకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. ఈ భూ ఆక్రమణలు భయట పడుతాయనే ఉద్దేశంతో ఈ ఘాతుకానికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. సబ్ కలెక్టర్ కార్యాల యంలో కీలకమైన రికార్డుల దగ్ధం అయినట్లు ఆయన తెలిపారు. పెద్దిరెడ్డి అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చే సమయంలో రికార్డుల దగ్ధం చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్‌గా ఐఏఎస్ అధికారిని నియమించడంతోనే దుండగులు ఈ ఘాతుకానికి పాల్పడ్డారని ఆయన తెలిపారు. రికార్డులు దగ్ధం కావడానికి కారకులైన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. కీలకమైన తపాలా విభాగం, 22(ఏ) విభాగంలో రికార్డులు కాలి బూడిద అయ్యాయి అన్నారు. 22(ఏ) విభాగంలో గౌతమ్ తేజ్ అనే అధికారి రాత్రి 11 గంటల వరకు కార్యాలయంలోనే ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో గౌతమ్ తేజ్‌పై అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. కాబట్టే ఉద్దేశ్య పూర్వకంగా అగ్నిప్రమాదం జరిగిందనే అనుమానాలు ఉన్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమాలు బయటపడతాయని ఉద్దేశంతోనే ఈ అగ్నిప్రమాదం జరిగిందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించి డిజిపి ద్వారకా తిరుమలరావు, సిఐడి చీఫ్ ప్రత్యేక హెలికాప్టర్‌లో మదనపల్లికి పంపించడం జరిగిందన్నారు.

**ఫైళ్ల దగ్ధంపై పోలీసుల అదుపులో గౌతమ్ తేజ్**

మదనపల్లె సబ్ కలెక్టరేట్లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గౌతమ్ తేజ్ను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం రాత్రి సబ్ కలెక్టరేట్లో 11వరకు గౌతమ్ తేజ్ విధులు నిర్వర్తించినట్లు తెలుసుకున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో గౌతమ్ తేజ్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వివిధ కోణాల్లో లోతుగా విచారిస్తున్నారు. మరి కొంత మంది కార్యాలయ సిబ్బందిని పోలీసులు అదుపులోకి తీసుకోనున్నట్లు సమాచారం.

## పట్టణములో నీటి సమస్య తలెత్తకుండా చూడండి

### అధికారులతో మున్సిపల్ ఇన్‌చార్జ్



పులివెందుల, మేజర్‌న్యూస్ : పట్టణంలో నీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారంస్థానిక మునిసిపల్ కార్యాలయం లో మునిసిపల్ సిబ్బంది తో కలిసి పట్టణం లో ఎక్కడే కానీ నీటి సమస్య ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరం అయిన చోట తక్షణమే పైప్ లైన్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వీధి దీపాల నిర్వహణ లో తగు జాగ్రత్తలు తీసుకొని అన్ని చోట్ల వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

గత ప్రభుత్వంలో గౌతమ్ తేజ్ పైన అనేక ఆరోపణలు ఉన్నాయి కాబట్టే ఉద్దేశ్య పూర్వకంగా అగ్నిప్రమాదం జరిగిందనే అనుమానాలు వస్తున్నాయన్నారు. గత ఐదేళ్ల కిందట నిర్మించిన కొత్త భవనంలో మంటలు ఎలా వ్యాపించాయని ప్రశ్నించారు. ఈ ఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పందించి డిజిపి ద్వారకా తిరుమలరావు, సిఐడి చీఫ్ ను ప్రత్యేక హెలికాప్టర్లో మదనపల్లికి పంపించడం జరిగిందన్నారు. ఈ ఘటనను సీరియస్ గా తీసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## ముగ్గురు రెవెన్యూ అధికారులు సస్పెండ్

మొదటి పేజీ తరువాయి

చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**అన్ని రెవెన్యూ కార్యాలయాలకు నైట్ వాచ్ మెన్ తప్పనిసరి :**

ఆర్డీవో, తహశీల్దార్..అన్ని రెవెన్యూకార్యాలయాలకు నైట్ వాచ్ మెన్..లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి ఆదేశించారు.

## శాంతి భద్రతలపై మాట్లాడే నైతికత వైసీపీకి లేదు

### మండల టిడిపి అధ్యక్షులు భానుగోపాల్ రాజు



వీరబల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో శాంతి భద్రతలపై మాట్లాడే నైతికత వైకాపాకు లేదని మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు విమర్శించారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం టిడిపి నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరు ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినుకొండలో జరిగిన హత్య వ్యక్తిగత హత్య అయితే రాజకీయ హత్య అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని అయినా ఆగ్రహం వ్యక్తం చేశారు. గవర్నర్ గారిని కలుస్తాం, ఢిల్లీలో ధర్నా చేస్తాం అంటూ జగన్ రెడ్డి నాటకాలకు తెర తీశారని ఆరోపించారు .గత ఎన్నికల్లో వైసిపి ని ప్రజలు ఛీ కొట్టిన ఆ నేతల తీరులో మార్పు లేదన్నారు. గత ఐదేళ్ల అరాచక పాలన లో ప్రజలు భయాందోళనలో గడిపారని చెప్పారు .నియంత పాలన సాగించిన గత ముఖ్యమంత్రి జగన్ నేడు తప్పుడు ఆరోపణలు చేస్తూ రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పై బురద జల్లాలనుకోవడం అవివేకం అన్నారు .ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అన్ని వర్గాల వారు వందలాదిమంది హత్య కావించబడ్డారని అప్పట్లో ఏ ఒక్క కుటుంబాన్ని పరామర్శించలేదని విమర్శించారు. అటవీక పాలన అంటూ మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఢిల్లీలో ధర్నా అంటూ అసెంబ్లీ కి రాకుండా ఉండేందుకే డ్రామాలాడటం వారికే చెల్లిందన్నారు. ప్రజలు గత రాక్షస పాలనకు చరమగీతం పాడి కేవలం 11 సీట్లు ఇచ్చిన వారి తీరు మారలేదన్నారు. ప్రజల్లో లేని అపోహలు సృష్టించి భయాందోళనలు కు గురి చేయడానికి ఇదంతా చేస్తున్నారని విమర్శించారు .

**కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో మంచినీటి సమస్యను పరిష్కరించండి :**

కస్తూర్బా పాఠశాల లో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీడీవో రామచంద్రారెడ్డి దృష్టి కి మండల టిడిపి అధ్యక్షులు భాను గోపాల్ రాజు తెలుగుదేశం నాయకులు తీసుకురావడం జరిగింది .వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అలాగే పలు గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకురావడంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్మోహన్ రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, యువ నాయకులు ధీరజ్ రెడ్డి, సాయిరాం రాజు, పవన్ కళ్యాణ్, బాలరాజు, సందీప్ కుమార్ రెడ్డి, రమణ, నాని, రామకృష్ణంరాజు, మంజునాథ ,శివ తదితరులు పాల్గొన్నారు.

## టెట్, డిస్సీ ఫ్రీ క్లాసులను వినియోగించుకోవాలి: జెవివి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ టెట్, డియస్సీ తెలుగు ఫ్రీ క్లాసులను వినియోగించుకోవాలని హెడ్మాస్టర్ రవిప్రకాష్, జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ పేర్కొన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈరోజు నుంచి తెలుగు క్లాసులు జెవివి ఆఫీసు నందు ప్రారంభం అయ్యాయి. ప్రారంభ సమావేశానికి ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్యం వైపు దృష్టిపెట్టి, ప్రతిరోజూ ప్రణాళికతో చదివినప్పుడు కాంపిటీషన్ లో విజేతగా నిలబడగలుగుతారని అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఉచితంగా క్లాసులను నిర్వహించడాన్ని వక్తలు అభినందించారు. అధ్యాపకులు డా. దస్తగిరి, చంటి మాట్లాడుతూ సిలబస్ ను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, అవగాహన పెంచుకోకుండా బట్టీ పట్టడం ఉపయోగపడదని అన్నారు. జెవివి ప్రధాన కార్యదర్శి సునీత మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి క్లాసులకు హాజరవుతున్నారని అన్నారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు.

## నిబంధనలు అతిక్రమించిన ఆటో డ్రైవర్‌కు జైలు శిక్ష

### ట్రాఫిక్ సిఐ సీతారామిరెడ్డి



కడప క్రైమ్ మేజర్‌న్యూస్: కడప నగరంలో రహదారి నిబంధనలు అతిక్రమించిన ఓ ఆటో డ్రైవర్ కు జైలు శిక్షతోపాటు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ సీతారామిరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కడప నగరంలో ఆదివారం వాహ నాల తనిఖీ నిర్వహించామన్నారు. ఈ క్రమంలో శివ అను ఆటో డ్రైవరు మద్యం సేవించినట్లు గుర్తించామన్నారు. బ్రీతింగ్ మిషన్ ద్వారా పరీక్షిం చగా మద్యం సేవించినట్లు నిర్ధారించామన్నారు. దీనిపై మోటారు వాహనాల చట్టం ప్రకారము కేసు నమోదు చేశామన్నారు. సోమవారం ఫస్ట్ క్లాస్ మ్యా జిస్ట్రేట్ ముందు శివను హాజరు పరిచామన్నారు. శివమద్యం సేవించినట్లు సాక్షాదారాలతో రుజువు కావడంతో సదరు మెజిస్ట్రేట్ 21 రోజులు జైలు శిక్ష,అలాగే రూ. 3500లు జరిమానా విధించినట్లు సీతారామిరెడ్డి వెల్ల డించారు.

## ఎస్ఆర్ఐటి కళాశాల లో ఓరియెంటేషన్ ప్రోగ్రామ్

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక : మండల పరిధిలోని లింగాపూరం లో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగు కళాశాలలో సోమవారం బి.టెక్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశము పొందిన నూతన విద్యార్థినీ విద్యార్థులకు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి మాట్లడుతూ తమ కళాశాల 2009లో బాలాజి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి అండ్ సైన్స్ పేరుతో స్థాపించబడింది, 200 మంది విద్యార్థులతో మొదలై 2016లో సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజిగా మార్చబడి అనుభవజ్ఞులైన ప్రొఫెసర్స్ మరియు అధ్యాపకులచే ఉత్తమ బోధనతో పాటు మౌలిక సదుపాయాలు, అధినతనమైన ల్యాబొరేటరీలు, డిజిటల్ లైబ్రరీ, విశాలమైన క్రీడా మైదానం, రవాణా సౌకర్యము మొదలగునవి కలిగి, న్యాక్, ఎన్.బి.ఏ గుర్తింపు పొంది 2023 లో అటానమస్ పొంది, ప్రతి విద్యార్థికి 100% ఉద్యోగ కల్పన కల్పిస్తూ నేడు 2000 మంది విద్యార్థులతో కొనసాగుతుందని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. కరస్పాండెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి విద్యార్థులకు ఆహ్వానం పలికి తమ కళాశాలలో చేసిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలను కుర్పించడానికి మెనేజ్మెంట్ కృషి చేస్తుందన్నారు. ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్‌రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మీ పిల్లలు ఫోనుకు బానిసయ్యారా.. ఇలా చేయాల్సిందే..!



వీరబల్లి మేజర్ న్యూస్ జూలై 21: ప్రస్తుత కాలంలో చిన్న పిల్లల నుంచి మొదలుకొని పండు ముసలి వారి వరకు చేతిలో స్మార్ట్ ఫోన్ కనబడుతుంది. చేతిలో సెల్ ఫోన్ లేకపోతే ఒక్క క్షణం కూడా పాలు పోదు. ముఖ్యంగా చిన్నపిల్లలు నిరంతరం ఫోనుకు బానిస అయ్యి ఫోను లేకపోతే కనీసం భోజనం కూడా చేయని పరిస్థితికి వెళ్లారు. భోజనం చేయాలన్న వారు నిద్రపోవాలన్నా కూడా తప్పనిసరిగా ఫోన్ పక్కన ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే పిల్లలు ఇలా ఫోన్ అడిక్ట్ కావడానికి గల కారణం పెద్దలే. చిన్నప్పుడు వారు భోజనం చేయాలని లేదా వాళ్ళు అల్లరి చేయకుండా ఉండడం కోసం వారి చేతిలో ఫోన్ పెట్టి మన పని మనం చేసుకుంటాము అయితే అదే వారికి అలవాటు గా మారి బానిసలుగా తయారయ్యారు. ఇక కరోనా రావటం వల్ల ఆన్లైన్ %-% క్లాసెస్ కూడా రావడంతో తప్పనిసరిగా పేరెంట్స్ కూడా పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే ఇలా పిల్లలు ఫోన్లకు బానిసలుగా మారి ఉంటే ముందుగా మనం వారిని గట్టిగా అరవకుండా అసలు వాళ్ళు సెల్ ఫోన్ లో ఏం చూస్తున్నారు. అనే విషయాన్ని గమనించి మెల్లిమెల్లిగా వారిని సెల్ నుంచి డైవర్ట్ చేసుకోవాలి. పిల్లలు తరచూ సెల్ ఫోన్ చూస్తూ ఉంటే మానిటర్ టైం సెట్ చేసి పెట్టాలి. అదేవిధంగా వారిని సెల్ ఫోన్ నుంచి బయటకు తీసుకు రావడం కోసం మనం కూడా కొన్ని సమయాలలో సెల్ ఫోన్ పక్కన పెట్టడం మంచిది. వారితో పాటుసరదాగా ఆడుకోవడానికి ప్రయత్నం చేయాలి లేదా మీతో పాటు పిల్లలను వాకింగ్ తీసుకువెళ్లాలి. ఇలా ఫిజికల్ యాక్టివిటీస్ లో పిల్లలను పాల్గొనేలా చేస్తే క్రమక్రమంగా సెల్ఫోన్ అలవాటు నుంచి బయటపడతారు. లేదా మనకు ఏదైనా వస్తువులు ఉపయోగపడితే వాటిని తీసుకురమ్మని చెప్పి పిల్లలను బయటికి పంపించాలి. ఈ విధంగా చేయటం వల్ల చిన్న పిల్లలను ఫోన్ నుంచి బయటకు తీసుకురావచ్చు. అలాకాకుండా వారి మనం అలాగే వదిలేస్తే వారికి కంటి చూపు సమస్యతో పాటు, ఒబిసిటీ రావడం మెడ భాగం పట్టేయడం వినికిడి లోపం తలెత్తడం వంటి సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి.

# విద్యుత్ కనెక్షన్ల కోసం అన్నదాత ఎదురుచూపులు



కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్ ఉమ్మడి కడప జిల్లాకు సంబంధించి ఎస్పీడీసీఎల్ పరిధిలో కీలకమైన 25 కెవి ఏ నియంత్రికలు 55 స్క్వేర్ ఎంఎం అల్యూమినియం తీగలు ఇన్సు లేటర్లు తదితర సామాగ్రి గత కొన్ని నెలలుగా అందుబాటులో లేవు దీంతో విద్యుత్ వినియోగదారులకు అందా ల్సిన సేవలు నిలిచిపోయాయి. కొత్తగా వ్యవసాయ సర్వీసులు ఆమోదం ఉన్న రైతులు నగదు చెల్లించిన కనెక్షన్లు మంజూరు చేయకుండా నిలిపేశారు మరోవైపు సామాగ్రి కొరతతో అభివృద్ధి విస్తరణ పనులు నిలిపివేశారు ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఎస్పీడీసీఎల్ ఎస్సీ కార్యాలయంలోని స్టోర్ డిపార్ట్మెంట్ నుంచి ఆయా సామాగ్రి సరఫరా నిలిచిపోవడంతో విద్యుత్ సహాయం ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పనులు చేయలేక పోతున్నారు. ఉమ్మడి కడప జిల్లాల పరిధిలో ఆరు డివిజన్లో వారీగా 2550 కనెక్షన్లకు ఆమోదం ఉన్న రైతులకు కొత్తగా వ్యవసాయ కనెక్షన్ ఇవ్వలేని మీ సహాయ స్థితిలో విద్యుత్ అధికారులు ఉన్నారనేది అర్థమవు తున్నది ఆయా సర్వీసులకు వినియోగంలోకి తీసుకురావా లంటే 25 కే.వి.ఏ సామర్థ్యం ఉన్న 799, విద్యుత్ ట్రాన్స్ఫారంలు 55 స్క్వేర్ ఎంఎంమందం గల 1.313 కిలో మీటర్ల అల్యూమినియం తీగలు అందు బాటులోకి రావాల్సి ఉంది ఉమ్మడి కడప జిల్లాలో గృహ వాణిజ్య పారిశ్రామిక లేఅవుట్లో కాలనీలకు విద్యుత్ సౌకర్యం తీగల బదలాయింపు ఇతర అవసరాల నిమిత్తం ఒకటి ఒకటి సున్నా సున్నా కిలోమీటర్ల వరకు కొత్తగా అల్యూ మినియం తీగలు ఏర్పాటుకు విని యోగదారులు ఎస్పీడీ సీఎల్కు నిర్దేశిత రుసుం చెల్లిం చారు కండక్టర్ సరఫరా లేక అతిగతి లేదంటున్నారు. మరోవైపు శాఖ పరం గా వివిధ అభివృద్ధి పనులకు ఆమోదం దృష్ట్యా 720 కిలో మీటర్ల వరకు అల్యూమినియం తీగలు అవ సరం ఉంది కొరత కారణంగా క్షేత్ర స్థాయిలో వినియోగం లేక కరెంటు సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు 55 స్క్వేర్ ఎంఎం మందం గల అల్యూ మినియం తీగలు కిలో మీటర్ చొప్పున రూ 69వేలు ధర ఉంది. 25 కెవి ఏ సామర్థ్యం ట్రాన్స్ఫా రం రూ 1.39 లక్షల ధరచేరి చేరింది గతంలో రూ 80 వేలు ఉండేది షిర్డీ సాయి గుత్తేదారు సంస్థ అమాంతంగా వీటి ధర పెంచింది. ఈ ధరలను గత ప్రభుత్వం సమ్మతిం చిందని విద్యుత్ శాఖ అధికారులు చెబుతున్నారు. అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం విద్యుత్ సర్వీస్ కనెక్ష న్ మంజూరు పై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తక్షణమే మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

### ఆగస్టు చివరిలోపు వ్యవసాయ సర్వీసులకు కనెక్షన్లు

ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో విద్యుత్ ట్రాన్స్ఫారంలు, తీగలు, ఇన్సులేటర్లు కొనుగోలు చేయలేకపోయాం. కొరత లేకుండా ఆయా సామా గ్రిని సమకూర్చుకొని వచ్చే ఆగస్టులోపు వ్యవసాయ సర్వీసులకు పూర్తిస్థాయి లో కనెక్షన్లు అందజేస్తాం. – రమణ, ఎస్ఈ ఎస్పీడీసీఎల్ కడప.

# ఆ గ్రామానికి వెళ్లాలంటే నరకయాతనే



రామాపురం మేజర్ న్యూస్: అంతరిక్షంలోకి వెళ్లి తిరిగి రావచ్చు కానీ ఆ గ్రామా నికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బం దులు పడి నరక యాతనలు అనుభవించా ల్సిందేనని ఆ గ్రామాల ప్రజలు వాపోతు న్నారు. రామాపురం మండలం కేంద్రం నుండి నీల కంఠరావు పేట గ్రామానికి వెళ్లే రహ దారి మరమ్మతులకు గురి కావడంతో గత ప్రభుత్వంలో ఆ రహదారి మరమ్మతులు చేయడానికి ఓ గుత్తేదారి కంపెనీకి అప్పగించారు కానీ ఆ గుత్తేదారు కంపెనీవారు కంకర తోలి వదిలివేయడంతో ఆ రహదారి నుండి వెళ్లే కల్పనాయి చెరువు అగ్రహారం మూగి రెడ్డిగారి పల్లి అడపలమాలపల్లి గాలం గుండ్లపల్లి గ్రామాల ప్రజలు విద్యార్థులు ఉపాధ్యాయులు వృద్ధులు ద్విచక్ర వాహనాలలో ఆటలలో వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నామని ఆటోడ్రైవర్ దర్బార్ వాపోయారు. ఇప్పటికైనా కొత్త ప్రభుత్వం మా గ్రామస్తుల బాధను అర్థం చేసుకొని త్వరితగతిన రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరు కుంటున్నామన్నారు

# మాల మహానాడు రాష్ట్రఅధికార ప్రతినిధిగా హరి



కలికిరి మేజర్ న్యూస్ : మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధిగా కలికిరికి చెందిన హరి అలియాస్ ఎస్టిడి హరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం తిరుపతిలోని యూత్ హాస్టల్లో నిర్వహించిన రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర కమిటీ సమావేశం అధ్యక్షుడు డాక్టర్ ఎం.లా సుదర్శన్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. అనంతరం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్టిడి హరి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నం దుకు రాష్ట్ర అధ్యక్షులకు, మాల మహానాడు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మాల మహానాడు మండలఅధ్యక్షుడు భానుప్రకాష్, రాయల సీమ విద్యార్థి విభాగం నాయకుడు మలతోటి నరేష్, కలికిరి మండల కమిటీ మెంబర్ గుండ్లూరు విజయ్ కుమార్, రెడ్డి ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సహదేవ, జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# ఈసిఈ విభాగం అధ్యాపకురాలికి డాక్టరేట్ ప్రధానం



రాజంపేట, మేజర్ న్యూస్ అన్నమా చార్య ఇంజనీరింగ్ కళాశాల, రాజం పేటలోని ఈసిఈ విభాగంలో సహాయ ఆచార్యురాలుగా పనిచేస్తున్న షేక్ ఫయాజ్ బేగమ్కు జే.ఎస్ యూని వర్సిటీ, ఉత్తరప్రదేశ్ వారిచే పి.హెచ్.డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎం.వి నారాయణ తెలియ జేశారు. వీరు ఆప్టిమైజింగ్ డేటా డెలివరీ మెకానిజమ్స్ ఫర్ ఎన్ ఎన్స్డ్ ఫర్మామెన్స్ ఇన్ 5జీ మొబైల్ నెట్ వర్క్స్ అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రధానం జరిగింది. వీరు డాక్టర్ సచిన్ సక్సేనా, ప్రొఫెసర్, ఐఐటీ డిల్లీ వారి పర్యవేక్షణలో ఈ పిహెచ్.డీ చేయ డం జరిగింది. తాను చేసిన పరిశోధన 5 పైజీ మెబల్ ఉపయోగాలు ఓఎఫ్డిఎం సిద్దాంతం ద్వారా త్వరగా సమాచారం త్వరగా ఇతర ప్రాంతాలకు చేరవేయ డం చాలా సులభతరంగా ఉంటుందని, 5జీలో ఉపయోగించే కొన్ని మోడ్యు లేషన్స్ స్కీమ్ ను కూడా అనుసంధానం చేయడం జరిగిందని, తద్వారా 5జీ మొబైల్ నెట్వర్క్ను ఆప్టిమైజేషన్ చేయడం సులభంగా ఉంటుంద్నన్నారు. ఈ సందర్భం గా కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ గంగిరెడ్డి, ఛైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, ఎగ్జిక్యూటీ వ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్ రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ నాగరాజు, డీన్స్, వివిధ విభాగాధి పతులు, అధ్యాపకబృందం షేక్ఫయాజ్ బేగమ్ను అభినందించారు.

# మంత్రి పీజీ భరత్ను కలిసిన అలయన్ పఠాన్ అక్బర్ ఖాన్



కడప అగ్రికల్చర్ మేజర్ న్యూస్ ఈరోజు ప్రముఖ విద్యాసంస్థల అధినేత, సామాజిక కార్యకర్త, లయన్ పఠాన్ అక్బర్ ఖాన్, భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ను కలిసి అనేక అంశాలపై చర్చించా రు. ముఖ్యంగా రాష్ట్రంలో రెండవ అతిపెద్ద సామాజిక వర్గమైన ముస్లింలు ఆర్థికపరంగా విద్యాపరంగా వెనుకబడి ఉన్నారని వారిని అభివృద్ధి పథంలోకి నడిపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని ఆయన మంత్రికి స్పష్టం చేశారు. కర్నూలు జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో రెండవ అధి కార భాష అయిన ఉర్దూ చదివే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కర్నూలు జిల్లాలోని డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం గత కొద్ది సంవత్స రాలుగా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందని, విశ్వ విద్యాలయంలో పేద విద్యార్థుల కొరకు హాస్టల్ భవనాలు లేవని పరిపాలన భవనాలు లేక అభివృద్ధి కొంటూ పడిం దన్నారు ప్రస్తుత విశ్వవిద్యాలయం బాడుగ బిల్డింగ్లో నడుస్తోందని, దీనిని వెంటనే ఓర్వకల్లులోని ప్రభుత్వ కేటాయించిన 500 ఎకరాల స్థలంలో శాశ్వత భవ నాలు నిర్మించాలని మంత్రికి నివేదించారు. అందుకు మంత్రి స్పందిస్తూ డాక్టర్ అబ్దుల్ హక్ విశ్వవిద్యాలయం కర్నూలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైనదని, తొందరలో ముఖ్యమంత్రితో మాట్లాడి శాశ్వత భవనాల నిర్మాణం చేయబడతా మన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా హాస్టల్ భవనాల నిర్మా ణం చేపడతామన్నారు. విశ్వవిద్యాలయానికి శాశ్వత భవనాల నిర్మాణంతో పాటు, ఇతర పాలనాపరమైన భవనాల నిర్మాణం కూడా అతి త్వరలో ముఖ్య మంత్రితో చర్చించి చేయబడతామన్నారు.

# తైక్వాండో పోటీలలో పులివెందుల విద్యార్థుల ప్రతిభ



పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ బెంగళూరులో నిర్వహించిన 2024 సౌత్ జోన్ తైక్వాండో ఛాంపియన్ పోటీల్లో పులివెందుల విద్యార్థులు ప్రతిభను చాటారని. యువ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు పథకాలు సాధించారని సోమవారం కోచ్ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూమినీ సబ్ జూనియర్ అండర్–25 కేజీల విభాగంలో 4గోల్డ్, 3 సిల్వర్ మెడల్స్, 30 కేజీల విభాగంలో 3గోల్డ్, 5 సిల్వర్ మెడల్స్ రెండు బ్రాంజ్ మోడల్స్, 45 కేజీల విభాగంలో 2 గోల్డ్, 3 సిల్వర్ మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు.

# ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలి

### అడిషనల్ ఎస్పీ సుధాకర్



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు ఎస్.పి(అడ్మిన్) లోసారి సుధాకర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ జి. వెంకట రాముడులు పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్.ఆదేశాల మేరకు సోమవారం నగరం లోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో బాధితులతో వారు స్వయంగా ముఖాముఖి మాట్లాడి ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకున్నారు. ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధి తులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ వర్క్ ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (ఎన్ సిఆర్ పి) లోఅలాగే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు అదనపు ఎస్.పిలు లోసారి సుధాకర్, జి. వెంకట రాముడు సూచించారు. కార్యక్రమంలో డి.టి.సి డి.ఎస్పీ కె. రవికుమార్ పాల్గొన్నారు.

# అన్యాక్రాంతం అవుతున్న స్మశాన స్థలాన్ని రక్షించండి

### రాయచోటి పట్టణ ప్రజలు వినతి



రాయచోటి, మేజర్‌న్యూస్ : రాయచోటి పట్టణంలో హిందువులకు ఉన్న స్మశాన వాటిక అన్యాక్రాంతం అవుతున్నదని పట్టణ హిందువులు సోమవారం నాడు స్పందన కార్యాక్రమంలో జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. పెమ్మాడపల్లికి పోయే రోడ్డులోని 801 సర్వేనెంబరులోని 6.80 ఎకరాల్లో 1969వ సంవత్సరంలో మిలటరీ చంద్రశేఖర్ రెడ్డి పంచాయతీ కార్యాలయంలో 6.80 ఎకరాల భూమి హిందువుల స్మశాన వాటికకు కేటాయించాలని చలానా కూడా కట్టిడం జరిగింది. గత 50 సంవత్సరముల నుంచి మా పూర్వీకుల అందరు ఈ భూమిలోనే చనిపోయిన వారిని పూడ్చు కొంటున్నాము. అయితే భూముల విలువ పెరిగిపోవడంతో కొందరు వైసిపి నాయకులు ఒక ప్రణాళిక ప్రకారం ఈ భూమిలో మురుగు నీరుతో కుంటలాగా తయారు చేసి శవాలు పూర్చుకోనివ్వకుండా చేశారని ప్రజలు తెలిపారు. రెండు నుంచి మూడు అడుగులు మురుగు నీటితో శ్మశానవాటిక మునిగి పోవడంతో మెల్లమెల్లగా చుట్టు ప్రక్కల భూములు వారు దాదాపుగా ఆక్రమించుకున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో ఈ విషయంపై ధర్నాలు కూడా చేసినా స్పందించ లేదన్నారు. ఈ సందర్భంగా స్మశాన వాటిక కమిటీ సభ్యులు నాగేశ్వర రావు మాట్లాడుతూ ఉమ్మడి కడప జిల్లా సమయంలో కలెక్టర్ హరికిరణ్ దృష్టికి ఈ స్మశాన వాటిక విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందన్నారు. గతంలో ఈ స్థలం స్మశాన వాటిక కోసం చాలానా కూడా కట్టడం జరిగిందని కలెక్టర్ తెలిపినట్లు ఆయన తెలిపారు. అంతే కాకుండా కబ్జారాయుళ్లు కాలిబాటగా ఉన్న దానిని వెడల్పుగా రోడ్లు వేసి యథేచ్ఛగా కబ్జాలకు పాల్పడినట్లు ఆయన తెలిపారు. ఈ విషయాన్ని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరలో ఈ స్మశాన వాటికల్లో కబ్జాలకు పాల్పడిన వారికి ఖాళీ చేయిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కబ్జాలకు పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని ఆయన తెలిపారు.

# రెసిడెన్షియల్ సెక్యూరిటీకి పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్



కడప కలెక్టరేట్, మేజర్ న్యూస్: జిల్లావ్యాప్తంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్లో ఉన్న ఆరు నెలల వేతనాలు ఇవ్వాలిని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్‌ను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ కలిసి వినతి పత్రం అందజేశారు ముఖ్యంగా సెక్యూరిటీకి ఆరు నెలలు వేతనాలు రాకపోవడం బాధాకరమన్నారు పిల్లలకు చేదోడు వాదోడుగా భద్రతగా ఉండి పనిచేస్తున్నారని చెప్పారు. వేతనాలు పడకపోయినా ఎప్పుడో ఒకసారి వస్తాయని విధులు నిర్వహించడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అలాంటి సెక్యూరిటీ వారికి తక్షణం ఫిబ్రవరి నుంచి ఇవ్వాల్సిన పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు అలాగే రిమ్స్ లో పనిచేస్తున్న సిబ్బందికి కూడా ఆరోగ్యశ్రీ డబ్బులు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో ఉన్న సెక్యూరిటీ వారికి వెంటనే జీతాలు ఇవ్వాలని జిల్లా డిసివోకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చెప్పారు. అలాగే రిమ్స్ సూపర్‌డెంట్‌కు వెంటనే ఆరోగ్యశ్రీ డబ్బులు సిబ్బందికి ఇవ్వాలని తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించాలి

మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తులను సంబంధిత అధికారులు. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్కరించా లన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీ ఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదాపై టిడిపి, వైసిపి దొందూ దొందే

### ప్రత్యేక హోదా రాష్ట్రానికి సంజీవిని, హక్కు

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించడంపై టిడిపి, వైసిపి దొందూ దొందే అని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి సంజీవిని, హక్కు అని, భిక్ష కాదని ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో దాదాపు 10 రాష్ట్రాల్లో ప్రత్యేక హోదా అమలవుతున్నట్లు వివరించారు. ప్రత్యేక హోదా ద్వారా కేంద్ర పన్నుల్లో రాయితీ ఉంటుందని, దీంతో పెట్టుబడి దారులు ప్రత్యేక హోదా రాష్ట్రాల్లో పెట్టుబడులు పెడతారన్నారు. అలాగే నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలకు 90 శాతం నిధులు, విదేశీ ఆర్థిక సంస్థల సహకారంతో రాష్ట్రాల్లో అమలయ్యే పథకాలకు నూరు శాతం నిధులు కేంద్రమే భరిస్తుందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని 2014, ఫిబ్రవరిలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేకహోదా ప్రకటించారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింటే ప్రత్యేక హోదా అమలైందని, సీమాంధ్ర స్వర్ణాంధ్ర అయిండేదన్నారు. బిజెపి మోసగారితనం, టిడిపి, వైసిపిల చేతకాని తనం వల్ల ప్రత్యేక హోదా అమలు కాలేదన్నారు. ఇటీవల ఏపి సిఎం చంద్రబాబు ప్రధానికి ఇచ్చిన వినతిపత్రంలో ప్రత్యేక హోదా ప్రస్తావన లేదన్నారు. టిడిపి ప్రత్యేక హోదా నైనా సాధించాలని లేదా ప్రభుత్వం నుండైనా వైదొలగాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

### చైర్మన్ శ్రీనివాసులు నాయుడు



కడపఅర్బన్, మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బిజెపి అనుబంధ సంస్థ అయిన భవన నిర్మాణ కార్మికుల సంఘం సలహా మండలి చైర్మన్ శ్రీనివాసులు నాయుడు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన రాష్ట్ర టిడిపి ప్రభుత్వాన్ని ఆయన కోరారు సోమవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు కార్మికులు జీవనోపాధి లేక పొట్ట కూటి కోసం ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు కార్మికులకు రిజిస్ట్రేషన్ లేక పోవడం వల్ల సంక్షేమ పథకాలు, వారికి రావలసిన బెనిఫిట్స్ పొందలేక పోతున్నారని వాపోయారు కోవిడ్ సమయం లో నష్ట పోయిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు గతంలో మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చినప్పటికీ న్యాయం జరగలేదని చెప్పారు ప్రస్తుత సిఎం చంద్రబాబు అయినా భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఇటీవల తమ రాష్ట్ర నాయకులు సోము వీర్రాజు సమక్షంలోనే మాజీ జిల్లా అధ్యక్షుడు యల్లారెడ్డిపై కొంతమంది రాజకీయ పునరావాస కోసం తమ బిజెపి పార్టీలోకి వచ్చిన వలస వాదులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల లోపు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. దీనికి సంబంధించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు ఈ సమావేశంలో మైదుకూరు కన్వీనర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

# శిక్షా సప్తాహ్ తో విద్యాభివృద్ధి సాకారం

### తల్లిదండ్రులు స్థానికుల సహకారంతో ముందుకు

### ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి వెల్లడి



రాయచోటి, మేజర్‌న్యూస్: నూతన జాతీయ విద్యా విధానం అమలులోనికి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా విద్యాభివృద్ధి సాకారానికి 'శిక్షా సప్తాహ్' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి తెలిపారు. సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, అన్నమయ్య జిల్లా డీఈవో శివ ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 22 నుండి 28 వరకు నిర్వహిస్తున్న 'శిక్షా సప్తాహ్' వారోత్సవాలలో భాగంగా అన్ని పాఠశాలల్లో 22 న బోధన అభ్యసన సామాగ్రి ప్రదర్శన, 23న పునాది అభ్యసన కార్యక్రమం, 24న క్రీడా దినోత్సవం, 25న సాంస్కృతిక దినోత్సవం,26న సాంకేతిక నైపుణ్యాల దినోత్సవం, 27న పర్యావరణ పరిరక్షణ దినోత్సవం, 28న సామాజిక భాగస్వామ్య దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వారోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్థానిక వనరులను ఉపయోగించి తయారు చేసిన బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అన్నమయ్య జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ సృజనాత్మక ఆలోచనలు పెంపొందించడానికి బోధనోపకారణాల ప్రదర్శన తోడ్పడుతుందన్నారు. పాఠ్య విషయానికి ఆదనపు సమాచారం ఇచ్చేందుకు, సులభంగా భావనల అవగాహనకు బోధన అభ్యసన సామాగ్రి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రదర్శనలో ఉంచిన కరపత్రాలు, గోడ పత్రికలు, రేఖా చిత్రాలు, ప్రాజెక్టుల నమూనాలు, విద్యా పరికరాల రేఖాగణిత నమూనాలు ప్రదర్శనకు హాజరైన తలిదండ్రులు, విద్యార్థులు, స్థానికలలో ఆసక్తిని రేకెత్తించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, కూలర్స్ హరినాధరాజు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం అగ్నిప్రమాదంపై వాస్తవాలను వెలికితీస్తాం

**టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు**



మదనపల్లె టౌన్, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాదంపై వాస్తవాలను వెలికితీస్తామని టిడిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు స్పష్టం చేశారు.సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,రాజంపేట పార్లమెంటు బీసీ సెల్ అధ్యక్షులు పి.సురేంద్ర యాదవ్,తంబళ్లపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ దాసిరి పల్లి జయచంద్రా రెడ్డి,దొమ్మలపాటి యశస్వి రాజ్,సీడ్ మల్లికార్జున నాయుడు, జోళపాలెం భవానీ ప్రసాద్,ఎస్.ఎల్.వి రఘు,రాటకొండ మధుబాబు, గుత్తికొండ త్యాగరాజు,బిజెపి నాయకులు భగవాన్,బర్నేపల్లి రవికుమార్,బండి ఆనంద్,పచ్చిపాల వసంత కుమార్,శ్రీనాథ్ రెడ్డి తదితరులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్మోహన్ రాజు మాట్లాడుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమైన రికార్డులు అగ్ని ప్రమాదంలో కాలిబూడిదైపోవడం జరిగిందన్నారు.ఇది నిజంగా షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా,గత పాలకులు చేసిన తమ పాపాలను బయటపడకుండా ఉండేందుకు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారా అనే విషయాలు విచారణలో బయటపడతాయన్నారు.ఈ ఘటన వెనుక ఎంతటి వారు ఉన్న వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ ఘటనను సీరియసుగా తీసుకొని ఏపీ డీజీపీ,సీఐడీ చీఫ్ లతో విచారణ చేయిస్తున్నారని ఆయన తెలిపారు.గతంలో అవినీతి పాల్పడిన అధికారులు,వారికి అండగా నిలిచిన గత ప్రభుత్వ పాలకుల భరతం పడతామని ఆయన స్పష్టం చేశారు.

## నీటి సమస్య పరిష్కారం కొరకు బోర్లను పరిశీలించిన మండల అధికారులు

**సర్పంచ్ సుజాతమ్మ సొంత నిధులతో మరమ్మత్తులు**





సుండుపల్లి మేజర్‌న్యూస్ : సుండుపల్లి మండలం పొలిమేరపల్లి గ్రామపంచాయతీ లో ని కొత్త వడ్డేపల్లి నందు, అలాగే వడ్ల తురకపల్లి నందు గత కొన్ని రోజులుగా నీటి సమస్యతో బాధపడుతున్నామని గ్రామ ప్రజలు సర్పంచ్ సుజాతమ్మకు తెలియజేయగా వెంటనే స్పందించిన సర్పంచ్ సుజాతమ్మ సంబంధిత ఆర్ డబ్ల్యు ఏ ఈ తో వెంటనే మాట్లాడి నీటి సమస్య కొరతను తీర్చేందుకు తగిన మరమ్మత్తుల కు అయ్యే నిధులను ఇస్తామని మీరు సంబంధిత సమస్యను వెంటనే పరిష్కరించడానికి చొరవ చూపాలని అని సర్పంచ్ సుజాతమ్మ తెలపగా వెంటనే స్పందించిన ఎండిఓ అమర్నాథ్ ఆర్డబ్ల్యూఇ ప్రసాద్, ఈవోపీఆర్డీలు సురేష్ బాబు లు సంబంధిత ప్రాంతాలకు వెళ్లి బోరు వేసే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం వారు తెలియజేస్తూ సర్పంచ్ సుజాతమ్మ బోర్లు వేసే దానికి అయ్యే నిధులు సొంతంగా ఇస్తామని చెప్పడంతో మేము నీరు పడే ప్రాంతాలను పరిశీలించామని త్వరగా ఈ సమస్యకు పరిష్కారం చేస్తామని తెలియజేశారు.

## ఇన్చార్జి వీసీగా విశ్వనాథ కుమార్ బాధ్యతలు స్వీకరణ



కడప రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ఆర్ట్స్ విశ్వవిద్యాలయం ఇన్చార్జి వైస్ చాన్సలర్ గా ఆచార్య జి విశ్వనాథ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. విశ్వనాథ కుమార్ ఈ నెల 18న ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలిలో చార్జి తీసుకున్నప్పటికీ లాంఛనంగా సోమవారం విశ్వవిద్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.సోమవారం విశ్వవిద్యాలయానికి విచ్చేసిన ఆయనకు ఇన్చార్జి రిజిస్ట్రార్ యన్ రాజేష్ కుమార్ రెడ్డి పూలబుకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఇంచార్జి వీసీ పూజా కార్యక్రమాలు నిర్వహించి, బాధ్యతలు స్వీక రించారు. విశ్వవి ద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది వీసీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## జనసేన పార్టీ సభ్యత్వ నమోదు



కడప అర్బన్, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం వేంప ల్లి నందు జన సేన పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని అట్ట హాసంగా ప్రారం భించారు పులివెం దుల నియోజక వర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకుడు దాసరి రవి శంకర్ ఇందులో ముఖ్య అతిథిగా హాజర య్యారు ఈ కార్యక్రమంలో పులివెం దుల నియోజక వర్గ ఇంచార్జీ హరీష్ ,చక్రాయపేట మండల ఇంచార్జీ నాగ మల్లయ్య, పులివెందుల మండల ఇంచార్జీ ఉమర్భా ష, వేముల, లింగాల, సింహాద్రిపురం మండల ఇంచార్జీలు శ్యామ్,నందు, మల్లి, ఎల్ఐసి మహేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలో పులివెందులలో ఎక్కువ సభ్యత్వాలు అందరూ కలిసి కట్టుగా చేబట్టాలని రవిశంకర్ తెలిపారు. ఇందులో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి ఎల్ఐసిలో ప్రమాద భీమా ఇన్సూరెన్స్ 5 లక్షలు శాశ్వత పూర్తి అంగవైకల్యంకు గురైతే 5 లక్షలు, పాక్షికంగా వైకల్యం కలిగితే 2.5 లక్షలు ప్రమాదం జరిగితే తక్షణం 50 వేలు ఇవ్వబడుతుందని తెలిపారు సభ్యత్వం తీసుకున్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు,వీర మహిళలకు ఏపి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతి కుటుంబానికి భరోసా ఇస్తున్నారని తెలిపారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం రికార్డుల దగ్ధంపై నిజాలు నిగ్గుతేల్చాలి

**భాజపా పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవికుమార్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఎంతో ఘనచరిత్ర కలిగిన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్ని ప్రమాదం,రికార్డుల దగ్ధంపై నిజాలు నిగ్గుతేల్చాలని మదనపల్లి బీజేపీ పట్టణ అధ్యక్షులు బర్నేపల్లి రవి కుమార్ డిమాండ్ చేశారు.సోమవారం మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట అగ్ని ప్రమాదంపై నిరసన తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డివిజన్ కేంద్ర మైన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో భూ రికార్డులు దగ్ధం కావడం దురదృష్టకరమన్నారు.పట్టణ నడిబొట్టులో ఉన్న సబ్ కలెక్టర్ కార్యాలయంలో భద్రతా వైఫల్యం స్పష్టంగా తెలుస్తోందని ఆరోపించారు.ఈ సంఘటన వెనుక వున్న అధికారులు,గత పాలకుల ప్రమేయంపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ భగవాన్,మదనపల్లి రూరల్ అధ్యక్షులు పచ్చిపాల వసంత కుమార్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లతోటల పెంపకం



కలసపాడు, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 100 శాతం సబ్సిడీతో పండ్ల తోటల పెంపకం చేపట్టవచ్చుని కలసపాడు మండల ఏఎఓ శివ శంకర్ రెడ్డి తెలిపారు. 5 లేదా అంతకంటే తక్కువ ఎకరాల భూమి కలిగిన చిన్న, సన్నకారు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సోమవారం ఈసీ టెక్నికల్ అసిస్టెంట్ల బిఎఫ్టీల ఫీల్డ్ అసిస్టెంట్ల సమావేశం నిర్వహించారు. రైతులకు పండ్ల చెట్ల పెంపకాలపై అవగాహన కల్పించాలని సూచించారు.ఆసక్తి గల రైతులు మండల ఉపాధి హామీ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీ టెక్నికల్ అసిస్టెంట్‌లు బిఫ్‌టీలు ఫీల్డ్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఓవరాల్ ఛాంపియన్‌గా పోరుమామిళ్ల క్రీడాకారులు



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : ఈనెల 21వ తేదీ ఆదివారం ప్రొద్దుటూరు వినాయక నగర్‌లోని దేవాంగ ఫంక్షన్ హాల్‌లో జరిగిన జిల్లా స్థాయి టైక్వాండో పోటీలకు కడప జిల్లా నలుమూలల నుండి 200 మంది టైక్వాండో క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా ప్రొద్దుటూరు డిఎస్పి మురళీధర్ పాల్గొన్నారు. కడప జిల్లా టైక్వాండో ప్రెసిడెంట్ శివశంకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు ఇవ్వడం జరిగింది. సబ్ జూనియర్ కేడిట్ జూనియర్స్ మరియు సీనియర్స్ విభాగంలో 32 బంగారు పతకాలు, 16 రజత పతకాలు, 14 కాంస్య పతకాలు సాధించి పోరుమామిళ్ల ఓవరాల్ ఛాంపియన్గా నిలిచింది అని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. ఇందులో బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులకు ఆగస్టు నెలలో అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించినట్లు మాస్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల కోచ్ ఉస్మాన్, ఆంజనేయులు, సుభాష్, గోవర్ధన్ ,బాలు మరియు నరసింహ ప్రసాద్ పాల్గొన్నారని మాస్టర్ తెలిపారు.

## వైవీయూ వైస్ ప్రిన్సిపల్‌గా ప్రొఫెసర్ పి. పద్మ



కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన యూనివర్సిటీ పీజీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గాఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ ఆచార్యులు ప్రొఫెసర్. పి. పద్మ నియమితులయ్యారు. నియామకపు పత్రాన్ని వైవియు వీసి ప్రొ కె. కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్. రఘునాధ రెడ్డిలు ఆమెకు అందజేశారు. ఈ స్థానంలో పనిచేస్తున్న ప్రొ షావలిఖాన్ కర్నూల్ ఉర్దూ యూనివర్సిటీ కి వీసీగా నియమితులు కావడంతో ఆ స్థానంలో ఆచార్య పద్మను నియమించారు. ఆచార్య పద్మ వైవీయూ హాస్టల్స్ అడిషనల్ చీఫ్ వార్డన్, ఎక్స్టర్నల్ ఎగ్జామినేషన్స్ చీఫ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలను నిర్వర్తిస్తారని ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుమానిటీస్ డీన్ ఆచార్య తప్పెట రామప్రసాద రెడ్డి, పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ఉన్నారు

## ఏడు ఎర్రచందనం దుంగలతో పాటు 2మోటారు సైకిళ్లు స్వాధీనం



సుండుపల్లె మేజర్‌న్యూస్ : రాజంపేట పరిధిలోని కావలిపల్లి రాయవరం సెక్షన్ వద్ద మామిడి తోటలో 7ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడంతో పాటు ముగ్గురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రెండు మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్సు ఇన్చార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాలతో, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అధ్వర్యంలో డీఎస్పీ చెంచుబాబు సూచన మేరకు ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్ఎస్ఐ కే.సురేష్ బాబుకు చెందిన టీమ్ ఆదివారం రాత్రి నుంచి అన్నమయ్య జిల్లా రాజంపేట సమీపంలోని సానిపాయ రేంజ్ లోని రాయవరం నుంచి ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లను తనిఖీ చేసుకుంటూ వెళ్లారు. సోమవారం తెల్లవారు జామున రెడ్డివారిపల్లి %-% మాచిరెడ్డిగారి పల్లి రోడ్డుకు తూర్పు వైపున ఉన్న మామిడి తోట వద్దకు చేరుకున్నారు. అక్కడ మూడు మోటారు సైకిళ్లపై కొందరు వ్యక్తులు కూర్చుని ఉన్నారు. వారిని చుట్టుముట్టగా, ఒక వ్యక్తి ఒక మోటారు సైకిల్ లో పారిపోయాడు. మిగిలిన ముగ్గురుని పట్టుకుని విచారించి, సమీపంలో ఎర్రచందనం దుంగలు కల డంప్ ను కనుగొన్నారు. అక్కడ ఏడు ఎర్రచందనం దుంగలు ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో అన్నమయ్య జిల్లా జిల్లేళ్లమంద పంచాయితీకి చెందిన జీ.సురేష్ (34), జీ అశోక్ (28), మాచిరెడ్డిపల్లికి చెందిన పందిపాటి తిరుమలయ్య ఉన్నారు. వీరిని అరెస్టు చేసి,. తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఆపరేషన్ లో అటవీ శాఖకు చెందిన సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## మాల విద్యార్థి సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షులుగా మలతోటి నరేష్ నియామకం



పీలేరు మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్ని కల అనంతరం మాల మహానాడు రాయలసీ మ జిల్లాల కార్యవర్గ సమావేశం 22-07-2024న తిరుపతి పట్ట ణం యూత్ హాస్టల్ నం దు మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసి డెంట్ యమలా సుదర్శనం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో కలికిరి మండలం అద్దవారిపల్లెకి మలతోటి నరేష్ ను మాల విద్యార్థి సంఘం రాయలసీమ జిల్లాల అధ్యక్షులుగా నియమించి నియామక పత్రాన్ని అందజే శారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయ సాధనకు తాను ఒక సైనికుడిలా పని చేస్తాను అని తెలిపారు.మాల జాతి అభ్యున్నతి కో సం శక్తివంచన లేకుండా శ్రమిస్తాను అని తెలిపారు.మాల విద్యార్థులకు అదేవిధంగా పేద విద్యార్థుల హక్కుల కోసం పోరాటం చేస్తాను అంతేకా కుండా మాలా విద్యార్థులలో విద్య మరియు సాధికారతను పెంపొందించే విధంగా పని చేస్తాను ,మాలా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు మరియు సవాళ్లను పరిష్కరించడానికి పోరాటం చేస్తాను ,మాలా విద్యార్థులు తమ ఆందోళనలు మరియు ఆకాంక్షలను వినిపించేందుకు ఒక వేదికను ఏర్పాటు చేసే విధంగా పనిచేస్తాను ,మాల కమ్యూనిటీ యొక్క సమగ్ర అభివృద్ధి మరియు అభ్యున్నతికి కృషి చేస్తాను అని తెలిపారు.తన పై నమ్మకం ఉంచి తను పదవి కేటాయించిన మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమల సుదర్శనం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వైభవంగా సౌమ్యనాథ స్వామి కళ్యాణం

### హరినామస్మరణ తో పులకించిన సౌమ్యనాథ ఆలయం

### - ముత్యాల తలంబ్రాలు సమర్పించిన పలువురు - తరలివచ్చిన భక్తజనం





నందలూరు, మేజర్‌న్యూస్ : రమణీయం కమనీయం రీతిలో సౌమ్య నాథు ని కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్స వాలలో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి కళ్యాణం చూచు వారులకు చూడ ముచ్చటగా సాగింది. కళ్యాణ వేడుకలను తిలకించేందుకు భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల పు ష్పాలతో కళ్యాణ వేదికను అలంకరించారు. ఆలయ అర్చకులు సునీల్ కుమార్ శర్మ బృందం చే శ్రీదేవి, భూదేవి సమేత సౌమ్యనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణ వేడుకలకు ఉత్సవమూర్తులను ముస్తాబు చేసి మేళతాళాల మధ్య కళ్యాణ వేదిక పైన ఆశీనులు గావించారు. పండితుల మంత్రోచ్చారణలు, పసుపులేటి శివ శంకర్ ల వ్యాఖ్యానంతో భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయం భక్తి పారవశ్యంతో నిండి పోయింది. ఉదయం అభి జిత్ లగ్నమందు పాంచరాత్ర ఆగమ ప్రకారం కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. వేద పండితులు ,ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో మాంగల్య ధారణ, ముత్యాల తలంబ్రాలు క్రతువులను నిర్వహించారు. రాజంపే ఎట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథరెడ్డి, మేడ విజయ శేఖర్ రెడ్డి, టీటీడీ డిప్యూటీ ఈవో నటేష్ బాబు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. పై వారందరినీ పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**కళ్యాణానికి హాజరైన ప్రముఖులు**

సౌమ్య నాథుని కళ్యాణ మహోత్సవానికి ఆర్టీసీ మాజీ రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, రాజంపేట ఆర్డిఓ రమణ రావు, డి.ఎస్.పి వి ఎన్ కే చైతన్య, ప్రముఖ నటుడు, దర్శకులు తోట వేణుగోపాల్, జనసేన పార్టీ నాయ కులు అతికారి దినేష్, గీతాంజలి విద్య సంస్థల అధినేత రమణ, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎద్దుల విజయ సాగర్, టిడిపి నాయకులు పల్లె సుబ్రహ్మణ్యం, గంట వాసుదేవయ్య, జంగం శెట్టి సుబ్బయ్య, చక్రాల రామసుబ్బన్నలు హాజరయ్యారు వీరిని ఆలయ మర్యాదలతో సత్కరిం చారు.

**భక్తులకు అన్నదానం**

కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధి కార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ వీఎన్కే చైతన్య, మన్నూరు సిఐ మంజు నాథరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ మహమ్మద్ అబ్దుల్ జహీర్ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. స్వర్ణాంధ్ర సంస్థ అధ్యక్షుడు వేపగుంట శ్యామ్రాజ్ ఆధ్వర్యంలో స్కౌట్ సభ్యులు భక్తులకు సేవలు అందించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత సౌమ్యనాథ స్వామి మాడవీధుల్లో విహరించారు. భక్తులు స్వామివారికి కాయ కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథ స్వామి గజ వాహనంపై మాడావీదులలో ఊరేగారు.ఈ కార్యక్రమంలో టీటీడీ సూపరిం డెంట్ హనుమంతు, ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం వైభవంగా రథోత్సవం నిర్వ హించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. రథం పై శ్రీదేవి భూదేవి సమేత సౌమ్య నాథుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు.

## సెప్టెంబర్ 14,15 తేదీల్లో ఆప్‌కి ఆవాజ్ రాష్ట్రస్థాయి వర్క్ షాప్




కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: సెప్టెంబర్ 14, 15 తేదీలలో ఆప్ కీ అవా జ్ రాష్ట్ర వర్క్‌షాప్‌ను జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఆరిఫ్ ఖాన్ మక్బూల్ బాషాలా పిలుపునిచ్చారు. సోమవారం ఆ సంస్థ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మైనార్టీలలో పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వెనుకబా టుతనం లాంటి సమస్యలతో పాటు, రాష్ట్రంలో లౌకికవాదాన్ని, మత సామరస్యాన్ని ప్రచారం చేయడానికి, మైనార్టీల రాజ్యాంగ బద్ధ హక్కుల పరిరక్షణ కోసం ఆప్ కి ఆవాజ్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఆప్‌కి ఆవాజ్ లో సెప్టెంబర్ 14,15 తేదీలలో రెం డు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించి భవిష్యత్తులో ముందుకు పోవడానికి వర్క్ షాప్ ఎంతో తోడ్పడుతుందని వారు అన్నారు ఇందులో నగర కార్యదర్శి అబిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.SURYAA.com

గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న సూర్య దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, వి.ఎన్.పల్లి, ముద్దనూరు, కొండాపురం, దువ్వూరు.

అన్నమయ్య జిల్లా : తంబళ్ళపల్లి, మొలకల చెరువు, గుర్రంకొండ, సంబేపల్లి, కలకడ.

సంప్రదించాల్సిన నెంబర్లు :
9177345622, 9491490468, 8897594213

# సబ్ కలెక్టర్ కార్యాలయం అగ్నిప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలి

## కాంగ్రెస్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ డిమాండ్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో ఒక సెక్షన్‌లో గల రికార్డులు పూర్తిగా కాలి బూడిదైన ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ డిమాండ్ చేశారు.సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. అధికారులు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని చెబుతున్నారని, ఇది నిజంగా ప్రమాదమా లేదా కొందరు వ్యక్తుల ప్రమేయమా అని నిగ్గు తేల్చాల్సి ఉందన్నారు. భూములకు సంబంధించిన రికార్డులు కలిగిన సెక్షన్ నందు ఈ అగ్నిప్రమాదం జరగడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. తాము చేసిన భూ ఆక్రమణలు ఎక్కడ బయటపడతా యోనని గత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు,అందుకు సహకరించిన అధికారులు ఈ దురాగతానికి పాల్పడి ఉండవచ్చునని,మదనపల్లికి నూతన సబ్ కలెక్టరును ప్రభుత్వం నియమించిన మరుసటిరోజే ఈ ప్రమాదం జరగడం తమ వాదనలకు బలం చేకూరుస్తోందన్నారు.ఈ ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి అగ్నిప్రమాదం వెనుక ఉన్న కుట్ర కోణాన్ని ఛేదించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మురళి,కాంగ్రెస్ నాయకులు మహబూబ్ పీర్, సయ్యద్ పాల్గొన్నారు.

# జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



నందలూరు మేజర్ న్యూస్ ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజక వర్గం జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశానుసారం రాష్ట్ర మంతటా జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతున్న సందర్భంగా ఈరోజు రాజంపేట జన సేన నేత యల్లటూరు శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో రెండవ రోజు ఉదయం నుండి నందలూరు జనసేన పార్టీ కార్యాలయంలో రాజంపేట పాతబస్టాండు సర్కిల్ నందు జన సేన నాయకులు, జనసైనికుల సమక్షంలో మహిళలు, యువత, ఆటో డ్రైవర్స్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని సభ్యత్వ నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, మాజీ సర్పంచ్ మన్నేరు లక్ష్మీ నరసయ్య, శింగంశెట్టి సురేష్,చల్లా నాగేంద్ర, ఆకుల చలపతి, పివిఆర్ కుమార్, పెడకాల సుధ,పూల మురళి, పత్తి నారాయణ, గాజుల కుళాయప్ప, మౌల, కటారు బాబు, పూల చంద్ర, నడిగడ్డ క్రిష్ణయ్య, తిప్పాయపల్లె ప్రశాంత్, మండెం కృష్ణ, తోట శ్రీను, శ్రీరాములు, రాజు, శ్రీనివాసులు,భాస్కర్, మహేష్, గణేష్, హరి పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించండి

## విద్యార్థులతో కలిసి ర్యాలీలో ఎస్ఐ కత్తి వెంకటరమణ




వల్లూరు, మేజర్‌న్యూస్ : కడప ఎస్ బాబా ఫక్రుద్దీన్, సెక్రెటరీ కం సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారి సూచనల మేరకు “ద్విచక్ర వాహనాలు మరియు పిలియన్ డ్రైవర్ల వినియోగదారులు రక్షిత తలపాగా హెల్మెట్ ఉపయోగించడంపై అవగాహన కల్పించుటకు హైకోర్టు డబ్ల్యూపి. పిల్ నంబర్:116/2024లో ఆదేశాలు జారీ చేయబడిన మొదలగు అంశాల గురించి అవగాహన కొరకు రోడ్ షో/ర్యాలీగ వేదాస్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి వల్లూరు పోలీస్ స్టేషన్ నుండి వల్లూరు హైవే రోడ్డు వరకు ర్యాలీగా వెళ్లడం జరిగినది, ఈ సందర్భంగా ఎస్సై కత్తి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని తెలిపారు, ప్రాణం విలువైనది ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు, ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటరీలు, కోర్టు సిబ్బంది, మరియు వేదాస్ స్కూల్ టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు



కడప, మేజర్‌న్యూస్: కడప నగరం చిన్న చౌక్ నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) ను జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ సోమవారం విజిట్ చేశారు. బాలికలు ఉంటున్న వసతిగధులను, టాయిలెట్స్, నీటి సదుపాయాలు, పరిశీలించారు. వారికి అందుతున్న భోజనం సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015, గౌరవ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ న్యాయ సహాయం కోసం హెల్ప్‌లైన్ - 15100, సద్వినియోగం చేసుకోవాలన్నారు. చదివిన సంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి, ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ ఉషారాణి, వార్డెన్ నాగేశ్వరి, ఉపాధ్యాయునిలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లతోటల పెంపకం

కలసపాడు, మేజర్‌న్యూస్ : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 100 శాతం సబ్సిడీతో పండ్ల తోటల పెంపకం చేపట్టవచ్చని కలసపాడు మండల ఏపీ ఓ శివ శంకర్ రెడ్డి తెలిపారు. 5 లేదా అంతకంటే తక్కువ ఎకరా ల భూమి కలిగిన చిన్న, సన్నకా రు రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరా రు. సోమవారం ఈసీ టెక్నికల్ అసిస్టెంట్ల బిఎఫ్టీల ఫీల్డ్ అసిస్టెంట్ల సమా వేశం నిర్వహించారు.

# మా నాయకుల ఫోటోలు లేకుంటే ఈ మాకు ఛాంబర్ అవసరం లేదు

## మునిసిపల్ చైర్ పర్సన్



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ : మా నాయకుల ఫోటోలు ఏర్పాటు చేసే అవకాశం లేకుంటే మా ఛాం బర్ అవసరం లేదని మున్సి పల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు పేర్కొన్నారు. సోమ వారం స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఛాంబర్‌లో ఆమె మీడియా సమా వేశంలో మాట్లాడుతూ తమకు రాజకీయ పరంగా అవకాశం కల్పించి, మున్సి పల్ ఛైర్మన్ పదవి ఇచ్చిన దివంగత ముఖ్యమంత్రి వై ఎస్.రాజశేఖర్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఫోటోలు ఏర్పాటు చేసే అవకాశం లేని పక్షంలో తనకు ఈ ఛాంబర్ అవ సరం లేదన్నారు. మున్సి పల్ ఛైర్మన్ ఛాంబర్‌లో తమ నాయకుల ఫోటోలు ఏర్పాటు చేయరాదని తెలిపే జీవో చూపాలని కోరారు. తన ఛాంబర్‌లో తాను ఏర్పాటు చేసుకున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఫోటోలు ఏర్పాటు చేస్తే జూలై 20న తొలగించారని, తాను లేని సమయంలో తన ఛాంబర్‌లోకి ప్రవేశించి ఇలా తొలగించడం బాధాకరమని, వారు తొలగించ డానికి గల జీఓ చూపాలని తాము కమిషనర్‌ను కోరామని, ఆయన సోమ వారం తెస్తామని, ఇంతవరకు తేలేదని, బుధవారం లోపు తేలేని పక్షంలో తాము చెట్టు క్రింద నుండి తమ నాయకుల ఫోటోలు ఏర్పాటు చేసి పాలన సాగిస్తామని వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జయంతి, సత్యం, జిలానీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్ , డిస్సీ ఫ్రీ క్లాసులను వినియోగించుకోవాలి: జెవివి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ టెట్, డియస్సీ తెలుగు ఫ్రీ క్లాసు లను వినియోగించుకోవాలని హెడ్మాస్టర్ రవిప్రకాష్, జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ పేర్కొ న్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం నుంచి తెలుగు క్లాసులు జెవివి ఆఫీసు నందు ప్రారంభం అయ్యాయి. ప్రారంభ సమావేశానికి ఉపాధ్యక్షులు ఈశ్వరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్యం వైపు దృష్టిపెట్టి, ప్రతిరోజూ ప్రణాళికతో చదివినప్పుడు కాంపిటీషన్‌లో విజేతగా నిలబడగలుగుతారని అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఉచితంగా క్లాసులను నిర్వహించడాన్ని వక్తలు అభినందించారు. అధ్యాప కులు డా. దస్తగిరి, చంటి మాట్లాడుతూ సిలబస్‌ను పూర్తిగా అవగాహన చేసు కోవాలని, అవగాహన పెంచుకోకుండా బట్టి పట్టడం ఉపయోగపడదని అన్నారు. జెవివి ప్రధాన కార్యదర్శి సునీత మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి క్లాసులకు హాజరవుతున్నారని అన్నారు. రోజూ మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు.

# పైపులైన్‌కు మరమ్మతులు



ఖాజీపేట మేజర్ న్యూస్ కడప జిల్లా మైదుకూరు నియోజక వర్గం పరిధిలోని మండల కేంద్ర మైన ఖాజీపేటలో గల టౌన్ మెయిన్ బజార్ నివాసులకు మంచినీరు కలుషితంగా వస్తున్నా యని సంబంధిత అధికారులకు వారు ఫిర్యాదు చేశారు. అధికారులు స్పందించి జె.సి.బి యంత్రం సాయంతో భూమి లోపల ఉన్న పైపులకు మరమ్మతులు చేశారు దీంతో మురుగునీరు తొలగి మంచినీటి సరఫరా జరుగుతుంది. స్థానిక ప్రజలు స్పందించిన సంబం ధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఆర్.డబ్ల్యూ.ఎస్ ఎ.ఇ ఉమామహేశ్వర్‌రెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధార్ క్యాంప్ లను ను సద్వినియోగం చేసుకోండి

అట్లూరు, మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి 36 లక్షల మంది ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోని వారు ఉన్నారు అలాగే చిన్న పిల్లలకి కూడా ఇప్పటివరకు ఆధార్ కార్డు తీసుకోకుండా ఉండే వారి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఆధార్ క్యాంపులను ఐదు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తోంది అందులో భాగంగా అట్లూరు మండలంలో ఉన్న 24 అంగన్వాడీ కేంద్రాలలో ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపు లను నిర్వహిస్తారు ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపులలో సిఎస్సి విఎల్ ఇ ల ద్వారా 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకు ఆధార్ కార్డు తీయడం జరుగుతుంది అంగన్వాడి కేంద్రాల వద్ద ప్రతిరోజు రెండు కేంద్రాల వద్ద ఆధార్ క్యాంప్ లను నిర్వహించడం జరుగుతుంది నేడు 23వ తేదీన వేమలూరు, ముత్తుకూరు, బోడీ శెట్టిపల్లి, 24న మాడపురు, కుమ్మర వారి పల్లి, 25న కోనరాజుపల్లి, కామసముద్రం , చిన్న కామసముద్రం, 26న కమలాకూరు, మన్యం వారి పల్లి 27న దీన్నె మీద పల్లి అంగన్వాడీ కేంద్రాలలో ఆధార్ ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తారని ఆయన తెలిపారు అలాగే మిగిలిన అంగన్వాడి కేంద్రాలలో వెంకట సురేష్ బాబు అట్లూరు కొండూరు, కుంభగిరి, తంబలగుంది పంచాయతీలలో ఆధార్ క్యాంపులను నిర్వహిస్తారని ఆయన తెలిపారు అందుచేత మండలంలో ఉన్నటువంటి 24 సెంటర్ల అంగన్వాడి టీచర్లు ఆయాలు పిల్లల తల్లిదండ్రులకు చెప్పి ఆధార్ కార్డులను తీయించుకునే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ప్రజలందరూ ఈ ఆధార్ ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలి

## ఉప ఎంపీపీ నారాయణరెడ్డి



రాజుపాళెం,మేజర్ న్యూస్: ప్రజలు అడిగిన సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా మండల గ్రామస్థాయి అధికారులు పనిచేయాలని ఉప ఎంపీపీ ఎస్.ఏ. నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ సభ భవనంలో ఉప ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నారాయణరెడ్డి మాట్లాడుతూ తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్యం, విద్యుత్తు,రవాణా తదితర వాటిల్లో గ్రామీణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసినప్పుడు ప్రజల అవసరాలను తీర్చవచ్చు అన్నారు. ఇంఛార్జి ఎంపీడీవో షాకీర్ అలీ ఖాన్ మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామ పంచాయతిల్లో మొబైల్ ఆధార్ క్యాంపులను నిర్వహిస్తున్నామన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు అలాగే సమావేశంలో ప్రజాప్రతినిధుల తెలిపిన సమస్యలపై ప్రాధాన్యత ఇస్తూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మండల వైద్యాధికారి మంజుల మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా దోమలు అభివృద్ధి చెందకుండా చూడాలన్నారు. వీటివల్ల మలేరియా, చికెన్ గున్యా డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడే అవకాశం ఉందన్నారు కలుషిత నీరు తాగకుండా స్వచ్ఛమైన తాగునీటిని సేవించాలన్నారు. ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా మంచి వైద్య సదుపాయాలు అందిస్తున్నామన్నారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ రాజా రామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా సత్వర చర్యలు చేపడుతున్నామన్నారు. మండల పశు వైద్య అధికారి ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పశువులు, జీవాల షెడ్లు నిర్మాణం కోసం మీని గోకులాలు మంజూరు చేస్తామన్నారు. పశువుల షెడ్లు నిర్మాణానికి 10 శాతం లబ్ధిదారుని వాటా జీవాల షెడ్ల నిర్మాణానికి లబ్ధిదారుల వాటా 30 శాతం చెల్లిస్తే మిగతా సొమ్ము ఉపాధి హామీ పథకం ద్వారా అందించడం జరుగుతుందన్నారు ఈ అవకాశాన్ని ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి రేషన్ కార్డు 5 ఎకరాలు లోపు భూమి ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవచ్చు అన్నారు ఆయా శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను తెలిపారు ఈ సమావేశంలో ఐసిడిఎస్ సిడిపిఓ అరుణ కుమారి, హౌసింగ్ ఏఈ శేఖర్, ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ లావణ్య, ఆర్ ఐ అశోక్ మండల స్థాయి అధికారులు పంచాయతి కార్యదర్శులు ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు పాల్గొన్నారు

# ప్రజల సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలి

## సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయరాదు

## డిఆర్ఓ సత్యనారాయణ




రాయచోటి, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీక రించిన వినతులను వేగవంతంగా పరిష్కరించాలని డిఆర్ఓ సత్యనారాయణ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హా లులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టం) కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ ఓ సత్యనారాయణ మాట్లాడు తూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా పరిష్క రించలేని సమస్యలను లబ్ధిదారునికి వివరిస్తూ వారికి అర్థమయ్యే విధంగా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. పిజి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఎక్కువగా భూ సమస్యలు వస్తుంటాయని భూ సమస్యలను నిర్ల క్ష్యం చేయకుండా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వీరబల్లి మండలం, కే వడ్డిపల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు తమ గ్రా మంలో తీవ్ర మంచినీటి సమస్య ఉందని తాగడానికి నీరు లేక కుంటలలో ఉన్న నీరు తాగి మా గ్రామస్తులు డెంగ్యు, మలేరియా, వంటి వ్యాధులకు గురయ్యార ని, కె.వడ్డేపల్లి గ్రామంలో సుమారు 200 పైచిలుకు ఇల్లు ఉన్నాయన్నారు. వెంటనే మా గ్రామానికి మంచినీటి వసతి కల్పించి సమస్య పరిష్కరించాలని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. చిన్నమండెం మండలం, మల్లూరు కొత్తపల్లెకు చెందిన కే. చంద్రయ్య, నా కుమారులు కే. రిత్విక్, కే.వి శ్వగిరి వీరు మదనపల్లి రోడ్డు లో ఉండే శ్రీ చైతన్య స్కూల్లో 9వ తరగతి చదువు తున్నారు. నాకు ప్రస్తుతం ఆరోగ్యం బాలేదు. ప్రైవేట్ స్కూల్లో ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్నాను. వీరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు టి సి ఇప్పించాలని అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని డిఆర్ఓ సత్యనారాయణ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రామ సుబ్బయ్య, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, డిఆర్ డిఎ పిడి సత్యనారాయణ, డిపిఓ ధనలక్ష్మి, డ్వామా పిడి మద్దిలేటి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సురేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ ను కలిసిన ఉమ్మడి కడప జిల్లా మాజీ కార్యదర్శి అభినేత్ర

## అభినేత్ర సేవలకు సముచిత స్థానం కల్పిస్తానన్న నారా లోకేష్



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శి తెలుగు యువత నాయకులు సిబిఎన్ సేవా ట్రస్ట్ చైర్మన్ అభినేత్ర హైదరాబాదు నుండి ఉండవల్లి లోని తన నివాసానికి చేరుకునేందుకు గన్నవరం విచ్చేసిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కలసి ఆహ్వానం ఆహ్వానం పలికారు ఉమ్మడి కడప జిల్లా మాజీ కార్యదర్శిగా తెలుగు యువత నాయకులుగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తమ కుటుంబం తెలుగుదేశం పార్టీ వెంటనే ఉందని ప్రత్యర్థులు బలమైన వారైనా ఒడిదుడుకులను ఎదుర్కొని ఇతర పార్టీల నుండి ఆహ్వానం వచ్చినప్పటికీ పార్టీని వీడి వెళ్లకుండా పార్టీ నియమ నిబంధనలు కట్టుబడి తెలుగుదేశం పార్టీ ద్వారా ప్రజాక్షేత్రంలో తమ కుటుంబం పలుమార్లు పోటీ చేసి గెలుపొందడం జరిగిందని తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి దశాబ్ద కాలంగా అభినేత్ర కుటుంబానికి తెలుగుదేశం పార్టీతో అభినేత్రి కుటుంబానికి ఉన్న రాజకీయ ప్రస్థానానికి నాలుగు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఎమ్మెల్యే అభ్యర్థి స్థానాన్ని ఆకాంక్షించినప్పటికీ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ కోసం కష్టపడి పని చెయ్ మీ రాజకీయ భవిష్యత్తు నా బాధ్యత నాకు వదిలి అని చెప్పి భుజం తట్టి భరోసా ఇచ్చారని నామినేటెడ్ ఎమ్మెల్సీ లేదా చైర్మన్ పదవి ఇవ్వాలని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుని కోరడం జరిగిందని సానుకూలంగా స్పందించి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మీ కుటుంబ సేవలో గాను ఈ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం హర్షదాయకమని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుకు అండగా నిలుస్తుందని పార్టీ కోసం కష్టపడి పని చేసిన సామాన్యులకు మంత్రి పదవి ఇచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయకత్వం యువ నాయకుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తనకు ఆదర్శమని లోకేష్ ఇచ్చిన మాట తనకు కొండంత ధైర్యం నింపిందని అభినేత్ర అన్నారు

# విద్యార్థులకు పోలీస్ శాఖ గురించి అవగాహన



వల్లూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వల్లూరు పోలీస్ స్టేషన్ నందు సోమవారం వేదాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ శాఖ గురించి అవగాహన కల్పించిన వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకటరమణ, విద్యార్థులకు అవగాహన సదస్సులో విద్యార్థులకు పోలీస్ స్టేషన్ నందు ఏ ఏ స్థాయి అధికారులు ఉంటారు, పోలీస్ స్టేషన్లో ఎవరెవరు ఉంటారు, ఎస్సై కది, రైటర్ రూమ్, కంప్యూటర్ ఆపరేటర్ చేయు పనులు, ఖైదీల గదుల గురించి, వివరంగా తెలియజేశారు. మరియు ఎస్సై రివాల్వర్ గురించి, సెట్ కాన్ఫరెన్స్ గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించరూ, విద్యార్థిని విద్యా ర్థులంతా చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని తెలిపారు, విద్యార్థి వయసులో కష్టపడితే రేపటి భవిష్యత్తు బాగుంటుందన్నారు, ఈ కార్యక్ర మంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు..